# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 359, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 13 - మార్చి - 2025




**పిల్లల్ని కనండి.. కానీ..: ఉదయనిధి స్టాలిన్**

- కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలి
- "2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది



**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు భారీ షాక్ ఇచ్చిన ఢాకా కోర్టు**

భారత్ లో ఆశ్రయం పొందుతున్న షేక్ హసీనా ఆమెను స్వదేశానికి రప్పించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం



**మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ**

మారిషస్ లో ప్రధాని మోదీ పర్యటన

అత్యున్నత జాతీయ పురస్కారం అందించి మోదీని గౌరవించిన మారిషస్ ప్రభుత్వం

## చంద్రబాబూ.. వారు పంపిన

# తొలి హెచ్చరిక ఇది

### చదువుకుంటున్న పిల్లలకు మీరు చేస్తున్న ద్రోహం కాదా?

**పిల్లలకు ఫీజులు- చంద్రబాబు సర్కారు బకాయిలు**

2024-25

| త్రైమాసికం | చెల్లింపు నెల | ఇవ్వాల్సింది | ఇచ్చింది |
|---|---|---|---|
| జనవరి-మార్చి | మే | రూ.700 కోట్లు | 2024-25లో ఇచ్చింది కేవలం **రూ.700 కోట్లు** (ఈ డబ్బులు కూడా చాలా మందికి చేరలేదు) |
| ఏప్రిల్-జూన్ | ఆగస్టు | రూ.700 కోట్లు | |
| జులై-సెప్టెంబర్ | నవంబర్ | రూ.700 కోట్లు | |
| అక్టోబర్-డిసెంబర్ | ఫిబ్రవరి | రూ.700 కోట్లు | |

2025-26

| త్రైమాసికం | చెల్లింపు నెల | ఇవ్వాల్సింది | కేటాయింపులు |
|---|---|---|---|
| జనవరి-మార్చి | మే | రూ.700 కోట్లు | కేవలం **రూ.2,600 కోట్లు** |
| ఏప్రిల్-జూన్ | ఆగస్టు | రూ.700 కోట్లు | |
| జులై-సెప్టెంబర్ | నవంబర్ | రూ.700 కోట్లు | |
| అక్టోబర్-డిసెంబర్ | ఫిబ్రవరి | రూ.700 కోట్లు | |

| | |
|---|---|
| 8 త్రైమాసికాలు x రూ.700 కోట్లు | = రూ.5,600 కోట్లు |
| వసతి దీవెనకు (ఏప్రిల్ 2024-ఏప్రిల్ 2025) | - రూ.2,200 కోట్లు |
| మొత్తం | - రూ.7,800 కోట్లు |
| 2024-25లో ఇచ్చింది కేవలం | - రూ.700 కోట్లు |
| **ఇవ్వాల్సింది** | - రూ.**7,100** కోట్లు |
| కానీ 2025-26లో కేటాయించింది కేవలం | - రూ.2,600 కోట్లు |



- చంద్రబాబూ మీ గత పాలనలోని ఆ చీకటి రోజులనే మళ్లీ మీరు తీసుకు వచ్చారు"
- అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థుల సహా అన్నివర్గాలకూ పార్టీ ఎప్పుడూ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను"

తాడేపల్లి: చంద్రబాబు కుట్రలను ఎక్స్ వేదికగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండగట్టారు. "పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే మీ కుట్రపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యయుతంగా "యువత పోరు" ద్వారా గళమెత్తిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులపై పోలీసుల దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాను" అంటూ ఆయన ట్వీట్ చేశారు. "పలుచోట్ల పోలీసులతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి ఈ సంవత్సర కాలంగా మిగతా 2లో

**ఫీజు పోరు అని పేరు పెట్టి...**

**ఆ తర్వాత యువత పోరు అని మార్చారు**



దేనిమీద పోరాడుతున్నారో క్లారిటీ లేదని లోకేశ్ విమర్శ

గతంలో రూ. 4,500 కోట్ల ఫీజులు బకాయిలు పెట్టారని మండిపాటు

ఫీజు రీయింబర్స్ మెంట్ పై చర్చకు సిద్ధమా? అని సవాల్




**ఆడవాళ్లే తెలివైనవారు**

అందుకే వారి కోసమే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం.. శాసనసభలో చంద్రబాబు ప్రకటన

అమరావతి పోరాటం చిరస్మరణీయం

టీడీపీతోనే మహిళా సాధికారత

వాళ్లు చేసిన పాపమేంటి



**నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు... వారిని పక్కన పెట్టకపోతే జగన్‌కు భవిష్యత్తు ఉండదు**

- చుట్టూ ఉన్న కోటరీతో జగన్ నష్టపోతున్నారన్న విజయసాయిరెడ్డి
- మళ్లీ వైసీపీలో చేరనని స్పష్టీకరణ
- విరిగిన మనసు మళ్లీ అతుక్కోదని వ్యాఖ్య
- వైసీపీలోనే ఉండాలని జగన్ కోరినా ఒప్పుకోలేదన్న విజయసాయి
- జగన్ బాగుండాలనే తాను కోరుకుంటున్నానని వ్యాఖ్య

**చంద్రబాబునాయుడుకు కొండా సురేఖ లేఖ**

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు అంశంపై లేఖ రాసిన మంత్రి

సిఫార్సు లేఖలను అనుమతించాలని తీసుకున్న నిర్ణయంపై హర్షం

టీటీడీ అధికారులు మీ ఆదేశాలను పట్టించుకోవడం లేదని లేఖలో పేర్కొన్న సురేఖ



మీ ఆదేశాలు పాటించేలా సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. మిగతా 2లో

# తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది

### "నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది

- బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదని, భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబం
- ప్రభుత్వం ప్రతి పౌరుని ఆకాంక్షలను నెరవేర్చి దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం
- రాష్ట్రంలో రూ. 20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు 2 లక్షల చొప్పున పంట రుణమాఫీని అమలు చేసింది
- రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచాం.



హైదరాబాద్: అన్ని రంగాల్లో సమృద్ధిని సాధిస్తూ, పురోగతిలో దేశానికి దిక్సూచిగా తెలంగాణను నిలబెట్టే నిర్మాణానికి అందరం సంఘటితంగా, విశ్వాసంతో, నిబద్ధతతో కలిసి ముందుకు సాగుదామని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. అవకాశాలకు నెలవుగా, అభివృద్ధి మార్గంలో సాధికారత కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది. ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పరిపుష్టి, సాంకేతిక విజ్ఞానంలో




ఆధునికత, సామాజిక న్యాయం వంటి అంశాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవబోతోందని గవర్నర్ ఉద్ఘాటించారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన వినూత్నమైన కార్యక్రమాలతో పాటు ఉజ్వలమైన భవిష్యత్తుకు తెలంగాణ అభివృద్ధికి రూపుదిద్దుకున్న ప్రణాళికలను గవర్నర్ తన ప్రసంగంలో మిగతా 2లో

# జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ

పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ

భారీ ఏర్పాట్లు చేస్తున్న జనసేన




అమరావతి: ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి మిగతా 2లో



**ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్**

- బీఏసీ సమావేశంలో నిర్ణయం
- నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు

### తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు

# పునాదులుగా మారారు

- నిరుద్యోగ సమస్య ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందన్న రేవంత్ రెడ్డి
- కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్న



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిరుద్యోగ సమస్య అంశం తెలంగాణ ఉద్యమాన్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్లిందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో నిరుద్యోగుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేసుకున్నారు. కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక మిగతా 2లో

**DECLARATION**

I, CHIPURI. REVATHI W/O SANDA-ANIL S/O ANJAIAH R/oDharmaram(m) addagudur married on 01/07/2021 residing at Dharmaram CHIPURI. REVATHI parents resides at (v)kanchanapally (m)addagudur (D)yayadri.

Declarant.
CHIPURI REVATHI
W/O SANDA ANIL

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు భారీ షాక్ ఇచ్చిన ఢాకా కోర్టు

బంగ్లాదేశ్ : భారత్ లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఢాకా కోర్టు భారీ షాక్ ఇచ్చింది. ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యుల ఆస్తులను సీజ్ చేయాలని ఢాకా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తీర్పుతో 124 బ్యాంక్ అకౌంట్లను అధికారులు సీజ్ చేయనున్నారు. గత ఏడాది ఆగస్ట్ లో బంగ్లాదేశ్ లో అల్లర్లు చెలరేగాయి. భారీ ఎత్తున హింస చోటుచేసుకుంది. దీంతో ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ కు వచ్చి తలదాచుకుంటున్నారు. హసీనాను బంగ్లాదేశ్ కు రప్పించేందుకు ఆ దేశం ఎన్నో ప్రయత్నాలు చేసింది. ఆమె పాస్ పోర్టును కూడా రద్దు చేసింది. ఆమెను బంగ్లాదేశ్ కు పంపించాలని భారత ప్రభుత్వానికి కూడా లేఖ రాసింది. అయినా భారత్ సానుకూలంగా స్పందించలేదు. తాజాగా, ఢాకా కోర్టు హసీనా, ఆమె బంధువుల ఆస్తులు, బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేయాలని ఆదేశించింది.

## మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం అందుకున్న ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్ర మోదీ మారిషస్ పర్యటన కొనసాగుతోంది. మోదీకి మారిషస్ దేశ అత్యున్నత జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఈ విశిష్ట పురస్కారాన్ని తాను వినమ్రంగా స్వీకరిస్తున్నానని, మారిషస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని మోదీ పేర్కొన్నారు. మారిషస్ సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ సందేశం ఇచ్చారు. ఇది నా ఒక్కడికి లభించిన పురస్కారంగా భావించడంలేదని, 140 కోట్ల మంది భారతీయులకు లభించిన గౌరవంగా భావిస్తున్నానని మోదీ పేర్కొన్నారు. కాగా, మారిషస్ రాజధాని పోర్ట్ లూయిస్ లో మోదీకి నిన్న ఘన స్వాగతం లభించింది. మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గులామ్ స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చి భారత ప్రధానికి స్వాగతం పలకడం విశేషం.

## పిల్లల్ని కనండి.. కానీ..: ఉదయనిధి స్టాలిన్

ఇంటర్నెట్ డెస్క్: లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తోన్న సంగతి తెలిసిందే. జనాభా ప్రాతిపదికన మాత్రమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రం లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయని అక్కడి నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పుట్టిన రోజు (మార్చి 1న) వేడుకల్లో భాగంగా ఉదయనిధి 72మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. "2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో, అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే ప్రక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే.. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా జననాల రేటును నియంత్రిస్తూ వస్తున్నాయని..దీని మూలంగాపార్లమెంటరీ ప్రాతినిధ్యంలో వాటి వాటా తగ్గే అవకాశం ఉంది" అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమిళనాడు నుంచి 39 మంది ఎంపీలు ఉన్నారని.. రాష్ట్ర జనాభా 7 కోట్లు కాబట్టి, డీలిమిటేషన్ ప్రక్రియ అమల్లోకి వస్తే ఆ సంఖ్య 31కి తగ్గుతుందని ఆయన అన్నారు. అయితే ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం 100కు పైగా సీట్లు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీని ప్రకారం చూస్తే రాష్ట్ర జనాభా కూడా అధికంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ..నవ దంపతులు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరిన విషయం తెలిసిందే.

## చంద్రబాబునాయుడుకు కొండా సురేఖ లేఖ

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లేఖ రాశారు. తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖల అమలు అంశంపై ఆమె ఈ లేఖ రాశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖల అమలుపై తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోరారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని ఇటీవల మీరు తీసుకున్న నిర్ణయం సంతోషాన్ని కలిగించిందని కొండా సురేఖ పేర్కొన్నారు. సిఫార్సు లేఖలపై సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కానీ తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను టీటీడీ అధికారులు పట్టించుకోవడం లేదని, మీ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని మంత్రి తెలిపారు. శ్రీవారిని దర్శించుకోవడానికి తెలంగాణ నుండి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ విషయంలో టీటీడీకి వెంటనే సూచనలు ఇవ్వాలని ఆమె కోరారు. సిఫార్సు లేఖల విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్

హైదరాబాద్: ఈ నెల 19వ తేదీన తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. ఈ నెల 14వ తేదీన హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవును ప్రకటించారు. ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు వివిధ పద్దులపై చర్చ చేపట్టనున్నారు.


## నన్ను ఎంతో అవమానించారు... కష్టపెట్టారు... వారిని పక్కన పెట్టకపోతే జగన్ కు భవిష్యత్తు ఉండదు

అమరావతి: కాకినాడ పోర్టు వాటాలను బలవంతంగా బదిలీ చేయించుకున్నారన్న కేసులో నిందితుడిగా ఉన్న మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సీఐడీ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మీడియాలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఎదగడానికి తనను కొందరు కిందకు లాగారని ఆయన అన్నారు. వైసీపీ అధినేత జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగా ఆయనకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. కోటరీ నుంచి బయటకు రాకపోతే జగన్ కు రాజకీయ భవిష్యత్తు ఉండదని అన్నారు. తన మనసులో జగన్ కు సుస్థిరమైన స్థానం ఉందని విజయసాయి చెప్పారు. జగన్ మనసులో మాత్రం తనకు స్థానం లేదని... అందుకే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కోటరీ వల్లే తాను జగన్ కు దూరమయ్యానని చెప్పారు. కోటరీ మాటలు వినొద్దని జగన్ కు స్పష్టంగా చెప్పానని తెలిపారు. భవిష్యత్తుల్లో మళ్లీ వైసీపీలో చేరే అవకాశమే లేదని స్పష్టం చేశారు. విరిగిపోయిన మనసు మళ్లీ అతుక్కోదని అన్నారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తాను ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. నాయకుడు అనేవాడు చెప్పుడు మాటలు వినకూడదని విజయసాయి అన్నారు. చెప్పుడు మాటలు వింటే... ఆ నాయకుడే కాదు... ప్రజలు, పార్టీ కూడా నష్టపోకతప్పదని చెప్పారు. తనకు, జగన్ మధ్య కొందరు విభేదాలు సృష్టించారని తెలిపారు. కోటరీకి అనుకూలంగా ఉంటేనే జగన్ వద్దకు తీసుకెళతారని చెప్పారు. జగన్ వద్దకు ఎవరినైనా తీసుకెళ్లాలంటే... కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని తెలిపారు. జగన్ బాగుండాలనే పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా తాను కోరుకుంటున్నానని అన్నారు. కోటరీ నుంచి బయట పడకపోతే జగన్ భవిష్యత్తు కష్టంగా ఉంటుందని చెప్పారు. "సార్... మీ మనసులో నాకు స్థానం లేదు. మీ మనసులో స్థానం లేనప్పుడు నేను పార్టీలో ఉండలేను. ఎవరు నిజాలు చెబుతున్నారో... ఎవరు అబద్ధాలు చెబుతున్నారో అర్థం చేసుకోండి. కోటరీ నుంచి బయటపడండి" అని జగన్ తో తాను మాట్లాడినప్పుడు ఆయనకు స్పష్టంగా చెప్పానని విజయసాయి తెలిపారు. పార్టీలో తనకు ఎన్నో పదవులు ఇచ్చారని... దీన్ని తాను కాదనడంలేదని చెప్పారు. కానీ, తనను ఎన్నో విధాలుగా అవమానించారని, కష్టపెట్టారని... తన మనసు విరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో ఉండాలని జగన్ తనను కోరినప్పటికీ తాను ఒప్పుకోలేదని చెప్పారు.

## ఫీజు పోరు అని పేరు పెట్టి... ఆ తర్వాత యువత పోరు అని మార్చారు

అమరావతి: వైసీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు. ఫీజు పోరు అని ముందుగా పేరు పెట్టి ఆ తర్వాత యువత పోరు అని మార్చడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలు దేనిమీద పోరాడుతున్నారో కూడా వారికి క్లారిటీ లేదని అన్నారు. గతంలో రూ. 4,500 కోట్ల ఫీజులు బకాయి పెట్టారని... ఇప్పుడు వారే ధర్నా అంటున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలోనే కరెంట్ ఛార్జీలను పెంచారని... ఇప్పుడు మళ్లీ వాళ్లే ధర్నా అంటున్నారని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఫీజు రీయింబర్స్ మెంట్, ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై మాట్లాడేందుకు తాము సిద్ధమని చెప్పారు. శాసనమండలిలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఏపీలో ప్రతి జంట ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలి



అమరావతి: ప్రతి ఆడబిడ్డ ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనాలి.. దీనిపై రాబోయే రోజుల్లో మానిటర్ చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తాజాగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యంగా మహిళా సాధికారితను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. టీడీపీతోనే మహిళా సాధికారిత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కుకు తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తు చేసారు. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదని తెలిపారు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేశామని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. డీలిమిటేషన్ పూర్తయితే దాదాపు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని తెలిపారు సీఎం చంద్రబాబు.

# తెలంగాణ భవిష్యత్తు మరింత ఉజ్వలమైంది

మొదటి పేజి తరువాయి



గవర్నర్ తన ప్రసంగంలో ఆవిష్కరించారు. యువ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పాలసీ, ప్రతి కార్యక్రమం, ప్రతి సంస్కరణ అవకాశాలు కల్పించడానికి, ప్రజల సాధికారత కోసం, సమ్మిళిత వృద్ధి కోసమని స్పష్టమైన విజన్‌తో నిర్దేశించబడిందని గవర్నర్ వివరించారు. బడ్జెట్ కేవలం అంకెల కూర్పు కాదని, భవిష్యత్తు కోసం ప్రభుత్వ ప్రాధాన్యతలు, విజన్‌కు ప్రతిబింబమని పేర్కొన్నారు. గవర్నర్ తన ప్రసంగంలో.. "నా తెలంగాణ ఒక అసాధారణ పరివర్తనకు చేరువలో ఉంది. ప్రభుత్వం ప్రతి పౌరుని ఆకాంక్షలను నెరవేర్చి దేశానికి ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ముందుకు వెళుతున్నాం. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అభిప్రాయాలకు అనుగుణంగా అపరిమితమైన అవకాశాలతో తెలంగాణ తన ప్రయాణాన్ని వేగవంతం చేస్తూ అభివృద్ధికి ఒక దిక్సూచిలా, ఒక మోడల్ రాష్ట్రంగా ఉండాలని భావిస్తోంది. జయ జయహే తెలంగాణ – జననీ జయ కేతనం.. తెలంగాణ గేయం రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన పోరాటాలు, త్యాగాలను గౌరవించడమే కాకుండా భవిష్యత్తు కోసం ఆశను, స్ఫూర్తిని నింపుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించడం ద్వారా ప్రభుత్వం సాహసోపేతమైన మార్పు దిశగా ప్రయాణానికి శ్రీకారం చుట్టింది. సామాజిక న్యాయాన్ని అందించే దిశగా ఇటీవల నిర్వహించిన సర్వే ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వం ఒక బిల్లును ప్రతిపాదించింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫారసుల ఆధారం ఎస్సీ ఉప వర్గీకరణపై బిల్లును ప్రవేశపెట్టనుంది. గ్రామీణ పాలనను బలోపేతం చేయడం, భూ సంబంధిత సేవలను సరళతరం చేయడం, భూ సమస్యలను సకాలంలో పరిష్కరించడం వంటి భూ పరిపాలనను క్రమబద్ధీకరించి, పౌరులందరికీ భూ భద్రత కల్పించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టింది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఇంధన రంగంలో భద్రత, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగావకాశాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ స్థిరమైన ఇంధనంలో అగ్రగామిగా ఉండేందుకు క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రోడ్ మ్యాప్‌ను ప్రకటించాం. రైతులు రాష్ట్రానికి ప్రాణం లాంటివారు. వ్యవసాయ రంగాన్ని పటిష్టపరచడానికి, భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండేలా ఒక ప్రత్యేక సంస్థగా ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 260 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి రికార్డుతో దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ ఆవిర్భవించింది. రాష్ట్రంలో రూ. 20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు 2 లక్షల చొప్పున పంట రుణమాఫీని అమలు చేసింది. రైతు భరోసా ఆర్థిక సహాయాన్ని ఏడాదికి ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచాం. రాష్ట్ర ప్రయోజనాలను కాపడటానికి కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటా కోసం ట్రిబ్యునల్ II ముందు బలంగా వాదనను వినిపించింది. మహిళల సాధికారత, రక్షణ సమాన అవకాశాల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహాలక్ష్మి పథకం ద్వారా 149.63 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం, తద్వారా మహిళలకు 500.95 కోట్లు ఆదా చేసింది. ఇందిరా మహిళా శక్తి మిషన్ ద్వారా ఒక లక్ష కోట్ల ఆర్థిక సహాయంతో లక్ష మంది మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తోంది. గృహజ్యోతి పథకం ద్వారా 50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందిస్తోంది. 43 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తూ రూ. 500 లకు ఎల్పీజీ సిలిండర్ అందిస్తోంది. యువజన సాధికారత కల్పించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ప్రపంచంతో పోటీ పడే నైపుణ్యాలు గల ప్రతిభావంతులను అందించడానికి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (ఎ%ూజు%) అందించే కార్యక్రమం చేపట్టాం. గత సంవత్సర కాలంలో 55 వేల మందికి పైగా యువతీ యువకులను ప్రభుత్వ ఉద్యోగాల్లో భర్తీ చేశాం. క్రీడల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు బిల్లును ఆమోదించాం. ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మెటిక్ చార్జీలను పెంచాం. మెట్రో రైలు నెట్ వర్క్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు వంటి ప్రాజెక్టులతో దేశంలోనే నెట్ జీరో సిటీగా ఆవిర్భవించాలన్న ఆకాంక్షతో ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తోంది. 7 మండలాలు, 56 గ్రామాలతో 765 చ.కి.మీ విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్ సిటీ దేశంలో పట్టణాభివృద్ధిలో ఒక నమూనా నిలువబోతోంది" అని గవర్నర్ గారు వివరించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, ఆరోగ్యశ్రీ పథకం కింద కుటుంబానికి 10 లక్షలకు పెంపు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు గృహ నిర్మాణం, విద్య, ఉపాధికి తీసుకున్న చర్యలు, రాష్ట్రంలో వ్యాపార అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా పారిశ్రామిక వృద్ధి సాధన, పెట్టుబడులను ఆకర్షించడం, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఐటీ హబ్‌ల విస్తరణ, ఏఐ, డేటా సెంటర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తెలంగాణ తన హోదాను సుస్థిరం చేసుకుంటున్న విధానాలు.. వంటి అనేక అంశాలల్లో తెలంగాణ లక్ష్యాలను గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

# చంద్రబాబూ.. వారు పంపిన తొలి హెచ్చరిక ఇది

మొదటి పేజి తరువాయి



ఈ సంవత్సర కాలంగా మీ ప్రభుత్వం పెడుతున్న కష్టాలపై నిలదీశారు. నిరుద్యోగులు, విద్యార్థులు మీకు పంపిన తొలి హెచ్చరిక ఇది.. చంద్రబాబు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. "పేదరికం వల్ల పెద్ద చదువులకు ఎవ్వరూ దూరం కాకూడదన్న దృఢ సంకల్పంతో మా ప్రభుత్వం విద్యాదీవెన ద్వారా సంపూర్ణ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, వసతి దీవెన ద్వారా హాస్టల్, మెస్ ఛార్జీలను నేరుగా వారి తల్లులు, ఆ పిల్లల ఖాతాలకే జమచేస్తూ, అమలు చేసిన ఈ పథకాలను మీ ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చింది. చంద్రబాబూ మీ గత పాలనలోని ఆ చీకటి రోజులనే మళ్లీ మీరు తీసుకు వచ్చారు" అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. "2024 జనవరి – మార్చి త్రైమాసికానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఏప్రిల్‌లో వెరిఫై చేసి, మేలో చెల్లించాల్సి ఉంది. అక్కడ నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ప్రతి త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున ఏడాదికి రూ.2,800 కోట్లు ఇవ్వాలి. వసతి దీవెన కింద హాస్టల్ ఖర్చులకు మరో రూ.1,100 కోట్లు ఇవ్వాలి. ప్రతి ఏడాదికి ఈ రెండు పథకాలకు రూ.3,900 కోట్లు ఖర్చు చేయాలి. కానీ చంద్రబాబుగారూ, మీరిచ్చింది కేవలం రూ. 700 కోట్లు. అదికూడా ఇప్పటికీ పూర్తిగా పిల్లలందరికీ చేరలేదు. ..అంటే గతేడాది పిల్లలకు బాకీ పెట్టిన రూ.3,200 కోట్లు, అదీ కాక ఈ ఏడాది ఖర్చుచేయాల్సిన మరో రూ. 3,900 కోట్లు, రెండూ కలిపితే రూ.7,100 కోట్లు ఈ సంవత్సరం ఖర్చుపెట్టాలి. అయితే ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది కేవలం రూ.2,600 కోట్లు మాత్రమే. దీని అర్థం పేద విద్యార్థుల చదువులు, వారి బాధ్యత విషయంలో మీరు తప్పించుకుంటున్నట్టే కదా ? ఆ పిల్లల జీవితాలను అంధకారంలోకి నెడుతున్నట్టే కదా? చదువుకుంటున్న పిల్లలకు మీరు చేస్తున్న ద్రోహం కాదా? విద్యార్థులను ఇంతగా ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు చంద్రబాబూ.. ..అధికారంలోకి వస్తే 20 లక్షల ఉద్యోగాలు లేదా అందాక నెలకు రూ.3వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం లేదు కదా వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను ఊడపీకుతున్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలంటే ప్రతి ఏటా రూ.7,200 కోట్లు ఖర్చు చేయాలి. కాని, గత ఏడాది బడ్జెట్లో ఒక్కపైసా కేటాయింపూ లేదు. ఈ ఏడాదికి కూడా ఒక్కపైసా కేటాయించలేదు. ఈ రెండేళ్లలోనే ప్రతి నిరుద్యోగికీ రూ.72వేల చొప్పున బకాయి పడ్డారు. అలాగే వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేస్తూ, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందనీయకుండా అడ్డుకోవడమే కాదు, పేద విద్యార్థులకు మెడికల్ విద్యను దూరం చేస్తున్నారు. ..కొత్త ప్రభుత్వం వచ్చి ఏడాదికూడా కాకముందే మిమ్మల్ని ప్రశ్నిస్తూ, నిరుద్యోగులు, ఇంతమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కడం ఎప్పుడైనా చూశారా చంద్రబాబూ? ప్రజల పక్షాన నిలుస్తూ, విద్యార్థుల సమస్యలపై, వారికోసం చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తూ "యువత పోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పిల్లలు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలందర్నీ అభినందిస్తున్నాను. అనేక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థుల సహా అన్నివర్గాలకూ పార్టీ ఎప్పుడూ తోడుగా నిలుస్తుందని భరోసా ఇస్తున్నాను" అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## జనసేన ఆవిర్భావ సభకు నామకరణం చేసిన పవన్...

మొదటి పేజి తరువాయి

ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని... ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యారావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.

## తొలిసారి కాదు .. రెండో సారి ఎన్నికల్లో గెలవడం గొప్ప

హైదరాబాద్ : 'మొదటి సారి ఎన్నికల్లో గెలవడం గొప్పకాదు.. రెండో సారి గెలవడం గొప్ప'అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. తెలంగాణ అసెంబ్లీ సమా వేశాలపై సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రేవంత్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలు. ఈ బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి. 15 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉంది. ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి. సభ్యులు ఖచ్చితంగా సభకు రావాల్సిందే. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా. జిల్లాల వారీగా ఎమ్మెల్యేలతో సమావేశం అవుతా. వచ్చే నెల 6 నుండి జిల్లాల వారిగా జిల్లా ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు,ఎంపీలు ,ఇతర ప్రజాప్రతినిధులతో లంచ్ మీటింగ్‌లు పెట్టుకుందాం. స్థానిక సమస్యలు, ఇతర అంశాలపై చర్చిద్దాం. మంత్రుల నియోజవర్గాలకు ఎక్కువ నిధులు వెళ్తున్నాయి అనే భావన చాలా మందిలో ఉంది. ఈ బడ్జెట్ సమావేశం లో అలా జరగదు.ఎమ్మెల్యేలందరికీ సమానంగా నిధులు ఇస్తాం.మొదటి సారి గెలవడం పెద్ద విషయం కాదు.రెండవసారి గెలవడం గొప్ప విషయం.మంత్రులు తప్పనిసరిగా హౌస్‌లో ఉండాలి.మొక్కుబడిగా హాజరుకావడం మంచిది కాదు'అని సూచించారు.

## సీఎల్పీలో ఎమ్మెల్యేకి సీఎం రేవంత్ క్లాస్!


హైదరాబాద్: సొంత పార్టీ ఎమ్మెల్యేపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడే సమయంలో మీరు మధ్యలో వెళ్లిపోతే ఎలా? క్రమశిక్షణతో మెలిగితేనే ఫ్యూచర్ ఉంటుందని క్లాస్ తీసుకున్నారు. ఇంతకి సీఎం రేవంత్ క్లాస్ తీసుకున్న ఎమ్మెల్యే ఎవరు? అసలేం జరిగింది. నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు సమావేశాల్లో ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాసనసభలో ప్రసంగించారు. ఈ అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహానికి గురయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో వ్యవహరించాల్సిన విధానంపై సీఎం రేవంత్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు పలు సూచనలు చేస్తున్నారు. ఆ సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కే.జానారెడ్డి కుమారుడు, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సమావేశం నుంచి భయటకు వెళ్లారు. దీంతో ఎమ్మెల్యే తీరుపై రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాట్లాడుతున్నా కదా. మీరు బయటకు వెళ్లడం ఏంటి? అని ప్రశ్నించారు. క్రమశిక్షణతో మెలిగితేనే ఫ్యూచర్ ఉంటుందని క్లాస్ తీసుకున్నారు. అనంతరం, తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారు

మొదటి పేజి తరువాయి

కానీ గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను గతంలోనే చెప్పానని, ఇప్పుడు అదే నిజమైందని ముఖ్యమంత్రి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50 వేలకు పైగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లను విప్పుతూ సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో సంతలో సరకులా ప్రశ్నాపత్రాలను అమ్మారని ఆరోపించారు. 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతోందని, ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 1 లక్ష వరకు ఖర్చవుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా అని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని సూచించారు. బడ్జెట్‌లో విద్యాశాఖకు ప్రాధాన్యత ఇచ్చామని, అందుకే రూ.21,650 కోట్లు కేటాయించామని చెప్పారు.

## ఆడవాళ్లే తెలివైనవారు: చంద్రబాబు



అమరావతి: మగవాళ్ల కంటే ఆడవాళ్లే చాలా తెలివైన వారని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా ప్రకటించారు. అందుకే మహిళలను దృష్టిలో పెట్టుకునే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన వాటా ఇచ్చింది ఎన్టీఆరే అన్న చంద్రబాబు... ఇప్పుడు మహిళలకే ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. మన సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అమరావతి పోరాటం చిరస్మరణీయం

శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ప్రజా రాజధాని అమరావతి మళ్లీ బతికిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మూడు రాజధానులంటూ గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు పోరాటాల చరిత్రలో అమరావతి పోరాటం చిరస్మరణీయమని చంద్రబాబు అన్నారు. 34 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారని.. అసలు వారి చేసిన పాపమేంటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

టీడీపీతోనే మహిళా సాధికారత

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తున్నారు. '1983లో మహిళా యూనివర్శిటీని టీడీపీ స్థాపించింది. 1995లో డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. 1996లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాం. ఇప్పుడు మహిళలకే ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. 8,9 వ తరగతి అమ్మాయిలకు సైకిళ్లు ఇచ్చాం. టీడీపీతోనే మహిళా సాధికారత ప్రారంభమైంది' అని వెల్లడించారు.

వాళ్లు చేసిన పాపమేంటి

అమరావతి మహిళలు చేసిన పాపం ఏంటని సీఎం చంద్రబాబు అసెంబ్లీ వేదికగా ప్రశ్నించారు. 'వాళ్ల భూమి మీద కూర్చుని.. వాళ్లనే హింసించారు. రాజధాని కోసం భూములిచ్చినవాళ్లను వేధించారు. అయినా వెనకడుగు వేయకుండా గత ఐదేళ్లు అమరావతి మహిళలు వీరోచితంగా పోరాడారు. వాళ్ల పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది'. అని చంద్రబాబు వెల్లడించారు. మగవాళ్ల కంటే ఆడవాళ్లే చాలా తెలివైన వారని ముఖ్యమంత్రి చంద్రబాబు శాసనసభ వేదికగా ప్రకటించారు. అందుకే మహిళలను దృష్టిలో పెట్టుకునే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన వాటా ఇచ్చింది ఎన్టీఆరే అన్న చంద్రబాబు... ఇప్పుడు మహిళలకే ఎదురు కట్నం ఇచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. మన సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## నాడు కోలాహలం.. నేడు కకావికలం

## - ఆవిర్భావ దినోత్సవాన ఎక్కడా ఎగరని వైసీపీ జెండా



రెంటచింతల, మండల రిపోర్టర్-శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్): వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు గత 14 ఏళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్న ఆ పార్టీ మండల నేతలు, కార్యకర్తలు బుధవారం నాటి 15వ ఆవిర్భావ వేడుకల కార్యక్రమం నిర్వహణ సన్నాహాలకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోకపోవడంతో కార్యక్రమ నిర్వహణ జరగక ఎక్కడా వైసీపీ జెండా ఎగరకపోవడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు , అభిమానుల్లో నిస్తేజం చోటు చేసుకుంది. నాడు తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పలు పార్టీ కార్యక్రమాలు స్వేచ్ఛగా నిర్వహించారు. అయితే తెదేపా అధికారం కోల్పోయి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెదేపా పార్టీ నేతలు, కార్యకర్తలు మండలంలో ఎటువంటి పార్టీ కార్యక్రమాలు చేపట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. కనీసం ఎక్కడా తెదేపా జెండా ఎగరకుండా తెదేపా శ్రేణులను కట్టడి చేసి నాడు ఇష్టారాజ్యంగా కొందరు వైకాపా నాయకులు నీతి బాహ్యంగా వ్యవహరించిన తీరే నేటి వైసీపీ దుస్థితికి కారణమని పలువురు భావిస్తున్నారు. గత 5 ఏళ్ళుగా స్థానిక మెయిన్ రోడ్డు పక్కన ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఎంతో ఆర్భాటంగా, అట్టహాసంగా పార్టీ కార్యక్రమాలను కోలాహలంగా నిర్వహించిన వైసీపీ నేతలు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ రోజు బుధవారం నాడు కకావికలమై కార్యక్రమ నిర్వహణ చేపట్టలేని నిస్సహాయ స్థితికి గురయ్యారు. ఇదిలా ఉండగా కార్యక్రమ నిర్వహణలో పాల్గొని కార్యకర్తలని ఉత్సాహపరుద్దామని మాచర్ల నుంచి బయలు దేరిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడైన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అనుమతి లేని కార్యక్రమంలో పాల్గొన వద్దని సూచిస్తూ పోలీసులు ఆయనను రెంటచింతల బైపాస్ నుంచే వెళ్లిపోమ్మనడంతో ఆయన రెంటచింతలకు రాని పరిస్థితితో స్థానిక నేతలు, కార్యకర్తలు పూర్తిగా డీలా పడ్డారు. కాగా వైకాపా నేతలు వైఎస్ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించలేని దుస్థితికి స్వయంకృతాపరాధమని కొందరు భావిస్తుండగా మరి కొందరు కర్మ ఫలితంగా పేర్కొంటున్నారు. అధికారంలో ఉండి అత్యుత్సాహంతో పేట్రేగి చెలరేగే పార్టీ శ్రేణులకు ఇలాంటి దీన పరిస్థితులే ఎదురవుతాయన్నది ఏ పార్టీలకైన వర్తిస్తుందని ప్రజలు అనుకుంటున్నారు.




## జేఎన్టీయూఏ బాల్ బాడ్మింటన్ పురుషుల జట్టుకు ముగిసిన శిక్షణ శిబిరం



నంద్యాల రిపోర్టర్/మోహన్ ( శుభోదయం న్యూస్): జేఎన్టీయూఏ బాల్ బాడ్మింటన్ పురుషుల జట్టుకు శిక్షణ శిబిరం మార్చి 12వ తేదీతో ముగిసినట్లు శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ సందర్భముగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శిక్షణ పొందిన క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశామని తెలిపారు. మార్చి 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి ఆల్ ఇండియా బాల్ బాడ్మింటన్ క్రీడ పోటీలు నార్త్ యూనివర్సిటీలో బెంగళూరులో జరిగే పోటీలో జేఎన్టీయూఏ బాల్ బాడ్మింటన్ జట్టు తరపున పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎండి శివరాం క్రీడాకారులను అభినందించారు.

## సెక్షన్ 22 ఏ1 భూములు-చుక్కల భూములను వెంటనే పరిష్కారించండి : కలెక్టర్ జి. రాజకుమారి




నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్): బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములు నిషేధిత జాబితాలో నుండి తొలగింపుపై జిల్లాస్థాయి స్క్రుటినీ కమిటీ సమావేశం జరిగింది. నంద్యాల ఆర్డీఓ విశ్వనాధ్, డోన్ ఆర్డిఓ నరసింహులు సంబంధిత మండల తాసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూముల పరిష్కారం పై వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సెక్షన్ 22 ఏ1 భూములు, చుక్కల భూములను నిషేధిత జాబితాలో తొలగించేందుకు 24 దరఖాస్తులను స్వీకరించారని ఇందుకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వాళ్లందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న చుక్కల భూములు, సెక్షన్ 22 ఏ1 భూములను పరిశీలించి అర్హతను బట్టి నిషేధిత జాబితాలో నుండి డీనోటిఫై చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలు మండల తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో సుగుణశ్రీ



నంద్యాల రిపోర్టర్ /మోహన్ (శుభోదయం న్యూస్): నిర్మాణ దశలో ఆగిపోయిన పట్టణ గ్రామీణ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం ప్రకటించిందని నంద్యాల ఎంపీడీవో సుగుణశ్రీ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గత ప్రభుత్వంలో నిలిచిపోయిన 205 మంది లబ్ధిదారులకు అదనంగా 137మంది బీసీ , 66మంది ఎస్సీ లబ్ధిదారులకు 50 వేలరూపాయలు,2మంది ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది అని క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తెలియజేసిన ఎంపీడీవో సుగుణశ్రీ. కుల, ఆదాయ పత్రాలు, భార్యా, భర్తల ఆధార్ కార్డు, పొజిషన్ సర్టిఫికెట్ సంబంధిత సచివాలయాల్లో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,ఎర్డ్,ఏపీఓ, హౌసింగ్ ఏఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఏ రాయితీలు అందకపోవడం చాలా బాధాకరం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ మత్స్యకారులకు రావలసినటువంటి రాయితీలు రావటం లేదని జిల్లా మత్స్యకార జాయింట్ డైరెక్టర్ బి కృష్ణ కిషోర్ ను కలిసిన. బాపట్ల జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు సి ఏ ఏ, అధారిటీ వారితో మత్స్యకార రైతుల చెరువుల లైసెన్స్ లు రెన్యువల్ చేయటం లేదని కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వలేదని. అంతేకాక కేంద్రం అందిస్తున్నటువంటి మత్యసంపద యోజన పథకం జిల్లాలో పూర్తిగా నిర్వీర్యోగంగా వ్యవహరిస్తున్నరు అన్నారు జిల్లా మత్స్యకార జెడి బి కృష్ణ కిషోర్ కు తెలియజేశారు. గత సంవత్సరం మత్స్యకార శాఖ కేంద్ర మంత్రి నిజాంపట్నం విచ్చేసినప్పుడు బ్యాంక్ల ద్వారా లబ్ధిదారులకు చెక్కులు రూపేనా ఇచ్చినటువంటి నగదు ఫోటోలకే పరిమితం అయింది కానీ ఈరోజుకి వారి ఖాతాలలోపడలేదని మత్స్యకార రైతులు బిజెపి మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాస్ రాజు దగ్గరకు వచ్చి వారి ఆవేదన తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. విలేజ్ ఫిషర్ అసిస్టెంట్లు డెవలప్మెంట్ ఆఫీసర్లు అసిస్టెంట్ డైరెక్టర్లు జాయింట్ డైరెక్టర్లు వీటి పట్ల మత్స్యకారులకు కనీస అవగాహనలు కూడా కల్పించకుండా ఎందుకు ఇంతటి నిర్లక్ష్యత వ్యవహరిస్తున్నారు అని అన్నారు మత్స్యకార జేడీ ని అడిగిన బాపట్ల జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు అన్నారు కార్యక్రమంలో కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అంగలకుదురు నటరాజు మువ్వల శ్రీనివాస్ పాల్గొన్నారు,

## మడగాస్కర్ దేశ దేశ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జస్టిన్ టోక్లీ తో ఆత్మీయ కలయిక ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: మడగాస్కర్ దేశ జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు, గౌరవనీయులైన జస్టిన్ టోక్లి ని మర్యాద పూర్వకంగా కలిసిన,లోకసభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,

## నాడు ఫీజు బకాయిలు ఎగ్గొట్టి, నేడు యువతో ఫీజు పోరు పేరుతో డ్రామాలు

### బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: నిజంగా ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని మీకు అనిపిస్తే అసెంబ్లీ సాక్షిగా అక్కడ ప్రస్తావించండి, దయచేసి యువత జీవితాలతో డ్రామాలాడవద్దు, ఐదు సంవత్సరాలలో ఒక్క డీఎస్సీ అన్నా ఇచ్చారా, నిరుద్యోగులను, యువతన మోసం చేసిన మీరు మాట్లాడుతుంటే చాలా హాస్యాస్పదంగా ఉంది.. మీరు చేసిన బాకీలు,నేడు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది ,బకాయిలు పెట్టిన వారే ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ పేర్కొన్నారు. జగన్ పెట్టిన ఫీజు బకాయిలు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఫీజు పోరు అంటూ వైసీపీ పిలుపునివ్వడంపై ఇదేం తీరు జగన్ అంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు ఇవ్వకుండా వారిని ఎంతో వేధించాడు జగన్. పీజీ విద్యార్థులకు అయితే అసలు ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చేదే లేదన్నాడు. అదేమని అడిగితే లాఠీ చార్జీలు చేయించాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ ఏడాదికి రూ.788 కోట్లను నేరుగా కాలేజీలకు చెల్లించిన కూటమి సర్కార్. జగన్ ఎగ్గొట్టిన రూ.4,271 కోట్ల పాత బకాయిలను కూడా విడతల వారీగా చెల్లించేందుకు అంగీకరించింది. నాడు విద్యుత్ చార్జీలు 10 సార్లు పెంచి, తాను పెంచిన విద్యుత్ చార్జీలు పై తానే ధర్నా చేస్తున్నారని జగన్ పై ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యుల నారా లోకేష్ , ఒక ప్రణాళికతో వెళుతున్నారని సంక్షేమం ,అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్నారని , అలాగే బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుగారు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్నారని నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నీటి చెరువుల విషయంలో, రహదారుల విషయంలో, ఆక్వా కల్చర్ రైతుల సమస్యల విషయంలో, టూరిజం డెవలప్మెంట్ విషయంలో, హాస్పటల్ అభివృద్ధి విషయంలో అధికారులు, నాయకులతో కలిసి చర్చించుకుంటూతనదైన శైలిలో పక్కా ప్రణాళికతో కొనసాగుతున్నారని, గతంలో ముఖ్యమంత్రులు తీసుకువచ్చి నిధులు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికిన నాయకులు, ఆ పనులు ఎందుకు చేయలేదో, ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని, చేతనైతే అభివృద్ధికి సహకరించాలి , మీకు అవకాశం ఇచ్చిన ఐదు సంవత్సరాల లో ఏమాత్రం అభివృద్ధి చేశారు ప్రజలకు తెలుసు అని అందుకే ప్రజల ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, ఆమె తెలియజేశారు, బాపట్ల పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ఎంపీ, మంత్రులు మరియు ప్రతి ఎమ్మెల్యే కొనసాగుతున్నారని పల్లం సరోజిని తెలియజేశారు.

## అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయండి : ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల పార్లమెంట్ పరిధిలో నెలకొన్న సమస్యలను పార్లమెంటు లో ప్రస్తావించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మరియు వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా బాపట్ల పార్లమెంట్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని అదేవిధంగా యువతకు ఉపాధి అవకాశాలు కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటు, పరిశ్రమల అభివృద్ధి, పర్యాటక రంగ అభ్వృద్ధికి కొరకు నిధులు కేటాయించాలని కోరిన,లోక్ సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్,

## పెద్దదోర్నాలో వైఎస్సార్సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



దోర్నాల, మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలందోర్నాల లోని నటరాజ్ కూడలిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్సీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసారుఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి, పార్టీ నాయకులు గుమ్మా అల్లూరయ్య ఎక్కంటి వెంకటేశ్వర రెడ్డి, అల్లు రాంభూపాల్ రెడ్డి, షేక్ షేక్షావలి, లాలూ నాయక్, . పెద్ద లక్ష్మయ్య, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## భూ సారా పరీక్ష వలన ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేసిన..... వ్యవసాయ శాఖ అధికారి డి జవహర్ లాల్ నాయక్




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న ఈ పంట నమోదు, వ్యవసాయ యంత్రికరణ, రైతు విశిష్ఠ నమోదు సంఖ్య, , పీఎంకిసాన్, మట్టి నమూనా సేకరణ, భూ సారా పరీక్ష వలన ఉపయోగాలు గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే ఈ పంట నమోదు చేసిన రైతుల జాబితా ను మరియు గ్రామ సభను నిర్వహించి, రైతుల జాభితాను చదివి వినిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నీలా నాయక్, హరిజన నాయక్, రైతులు పాల్గొన్నారు మరియు పెద్ద బొమ్మలాపురం గ్రామ రైతులు చెనుగుడుపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యార్థులు చదువులో రాణించాలి జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ బాషా



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాష అన్నారు కనిగిరి కస్తూర్బా పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులతో ఆయన బుధవారం మాట్లాడారు. రోజుకు 24 గంటల సమయం ఉంటే దాంట్లో కనీసం 17 గంటలకు సమయాన్ని చదువుకోవడానికి కేటాయించాలని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అద్భుతమైనటువంటి మార్కులను సంపాదించి ఉజ్వలమైన భవిష్యత్తుతో రాబోయే తరాలకు రోల్ మోడల్ గా మీరందరూ నిలవాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆ మీరు అలా కాకుండా బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేస్తూ మీరు రాణించాలని మంచి భవిష్యత్తు మీకు ఉంటుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హసీనా బేగం అధ్యక్షతన జరిగినటువంటి ఈ కార్యక్రమం దాదాపు గంటపాటు నడిచింది ఎంతో ఆసక్తికర విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పేరెంట్స్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు తప్పనిసరిగా తోడ్పాటు అందిస్తానని ఇంటర్మీడియట్లో ఎక్కువ మంది విద్యార్థులని చేర్చడానికి కృషి చేస్తానని కూడా ఆయన అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ శోభారాణి ఎస్ఎంసి సభ్యులు నాగరాజు పద్మ తదితరులు పాల్గొన్నారు. ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షుడు షేక్ గయాజ్ భాష అన్నారు కనిగిరి కస్తూర్బా పాఠశాల టెన్త్ క్లాస్ విద్యార్థులతో ఆయన ఈరోజు మాట్లాడారు. రోజుకు 24 గంటల సమయం ఉంటే దాంట్లో కనీసం 17 గంటలకు సమయాన్ని చదువుకోవడానికి కేటాయించాలని పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో అద్భుతమైనటువంటి మార్కులను సంపాదించి ఉజ్వలమైన భవిష్యత్తుతో రాబోయే తరాలకు రోల్ మోడల్ గా మీరందరూ నిలవాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆ మీరు అలా కాకుండా బాగా చదువుకొని మంచి ఉద్యోగాలు చేస్తూ మీరు రాణించాలని మంచి భవిష్యత్తు మీకు ఉంటుందని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హసీనా బేగం అధ్యక్షతన జరిగినటువంటి ఈ కార్యక్రమం దాదాపు గంటపాటు నడిచింది ఎంతో ఆసక్తికర విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన పేరెంట్స్ మీట్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు తప్పనిసరిగా తోడ్పాటు అందిస్తానని ఇంటర్మీడియట్లో ఎక్కువ మంది విద్యార్థులని చేర్చడానికి కృషి చేస్తానని కూడా ఆయన అన్నారు. ఎస్ఎంసి చైర్మన్ శోభారాణి ఎస్ఎంసి సభ్యులు నాగరాజు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విద్యార్థి పోరు ధర్నా కార్యక్రమంలో దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిర్వహించిన విద్యార్థి పోరు ధర్నా కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల



నారాయణ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగావిద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీలను తక్షణమే నెరవేర్చాలని వసతి దీవెన బకాయిలు తక్షణమే చెల్లించాలని కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఉపసంహరించుకుని, పేదలకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని కోరుతూ ఒంగోలు శ్రీయుత కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# సందాని కుటుంబ సభ్యులను పరామర్శించిన.మాజీఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణానికి చెందిన షేక్ సందాని ఇటీవల గుండెపోటుతో అకాలమరణం చెందిన విషయం విదితమే.బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సందాని గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.టీడీపీ లో తన వెన్నంటే ఉండి తన విజయానికి కృషి చేసారని ఈ సంధర్భంగా గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ షేక్ జిలానీ, మాజీ కౌన్సిలర్స్ షేక్ ఫయాజ్, రహిమ్,బొట్టు శ్రీను,షరీఫ్, రహమాన్ ,బిసి సంఘం నాయకులుబత్తుల ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# లింగసముద్రంలో ఘనంగా వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుక



లింగసముద్రం కే సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం మండలంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో వైయస్ పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరించడం జరిగింది మొదటగా నాయకులు కార్యకర్తలు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జెండా ఆవిష్కరించడం జరిగింది. లింగసముద్రం వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్లు పులి రాఘవులు పిచ్చపాటి తిరుపతి రెడ్డి పెన్నా రమణయ్య బేరి వెంకటేశ్వర్లు కే సురేష్ కొమ్మి పోతులూరయ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన షైనీ పెద్ద మనసుతో ఆదుకోండి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన ముప్పవరపు షైనీ ఈనెల తొమ్మిదోన ఒంగోలులో పరీక్షలు రాసేందుకు నెల్లూరు నుండి ట్రైన్ లో వెళ్తున్న సమయంలో కాలుజారి రైలు కిందపడి ఎడమ కాలు తీసివేసే పరిస్థితి మరియు అధిక రక్తస్రావం ఎక్కువగా పోవడంతో ముప్పవరపు షైనీ కుటుంబం ఆర్థికంగా చాలా పేద కుటుంబం ఆసుపత్రి ఖర్చులకోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు షైనీ తండ్రి చిన్న వయసులోనే మరణించారు అమ్మగారు కరువు పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు కావున దాతలు ముందుకు వచ్చి షైనికి సహాయ సహకారాలు చేయవలసిందిగా వారి కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారు.

# కష్టానికి తగ్గ ఫలితం వచ్చింది జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు



పామూరు మండలం రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): జనసేన పార్టీ ఆవిర్భవ సభను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక సమన్వయ కర్తను నియమించారు వారి ఇప్పటికీ వారి పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ నేతల శ్రేణులతో సమావేశాలు నిర్వహించారు సమన్వయ కర్తలతో పార్టీ ముఖ్య నేతలు చర్చించి మాదాసు రమేష్ పిఠాపురం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ హాజరయ్యేందుకు పార్టీ శ్రేణులు వీర మహిళలు ఎంతో ఉత్సాహంగా చూస్తున్నారని తెలిపారు వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు ఈ మేరకు కమిటీ ఏర్పాటు పార్టీకి మొదటి నుంచి కష్టపడుతున్న జన నాయకులు సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ పేరును అధిష్టానం ప్రకటించడం కనిగిరి నియోజకవర్గం లో జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు జనసేన ఆవిర్భావ సభకు కనిగిరి నియోజకవర్గంలో అత్యధికంగా పాల్గొని సభను జయప్రదం చేయాలని మాదాసు రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి గిరిజనుడు భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో ఎదగాలి ఓఎన్జిసి చీఫ్ జనరల్ మేనేజర్ మురుగేషన్





పోలవరం ప్రతినిధి, (శుభోదయం న్యూస్): గిరిజనుడు భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తితో ఎదగాలని ఓఎన్జిసి చీఫ్ జనరల్ మేనేజర్ మురుగేషన్ అన్నారు. బుధవారం పోలవరం మండలం చేగొండపల్లిలో ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఓఎన్జిసి సౌజన్యంతో గౌతమి నేత్రాలయ వైద్య నిపుణులతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో జరిగిన సమావేశంలో ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజారోగ్య సంరక్షణకు ఓఎన్జిసి అందించిన సేవా సహకారాలు ఎనలేనివన్నారు. ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ మాట్లాడుతూ గిరిజనులకు ఆధ్యుడు పూజ్యుడు భగవాన్ బిరసముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య జనరల్ వైద్య శిబిరం నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన ఓఎన్జిసి అధికారులకు గౌతమి నేత్రాలయ వైద్య నిపుణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఓఎన్జిసి అధికారులకు వైద్య నిపుణులకు సాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఓఎన్జిసి మేనేజర్ పాల జైవర్ మరియు చీఫ్ జియో పిజిసిస్ట్ కె. ముత్తయ్య మాట్లాడుతూ సాటి వారికి సహాయం చేయడంలో ఓఎన్జిసి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఉచిత నేత్ర వైద్య శిబిరం సాధారణ సమస్యల వైద్య శిబిరం నిర్వహణ ద్వారా పలువురి ఆరోగ్య సంరక్షణకు సహాయపడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ప్రతి గిరిజనులు విద్యలో రాణించి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐటీడీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ గంగు అనిల్ కుమార్ మాట్లాడుతూ సేవా శిబిరంలో సుమారు 500 మంది వైద్య సేవలు పొందారని వారిలో 200 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన అభివృద్ధి గురించి మాట్లాడరు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు గునపర్తి చిన్ని, కొణతాల ప్రసాద్, గౌతమి నేత్రలయం వైద్యులు, సర్పంచులు కలుం బాపిరాజు, జారం సీతారామలక్ష్మి, వైస్ ఎంపిపి చాపర్ల వెంకటాచలం, కాటాలా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించి......

## యువత పోరు కార్యక్రమం బయలు దేరిన లేపాక్షి వైసీపీపార్టీ నాయకులు, కార్యకర్తలు...





లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్ ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎవ్వరు చేయలేని విధంగా ప్రజలకు సేవలు,రైతులకు అండగా,సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య ప్రజా సంక్షేమ%శీ% చేసిన ఘనత %హా% రాజశేఖర్ రెడ్డి గారి తనయుడు జననేత, బడుగు బలహీన వర్గాల ఆషాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి %హా% జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన %హా=జూ% పార్టీ ఆవిర్భావ దినోత్సవసందర్భంగాహిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి దీపిక వేణు రెడ్డి సూచనలు మేరకు లేపాక్షి మండలం కేంద్రం లో ఉదయం %హా=% విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి దీపిక వేణు రెడ్డి తో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో జిల్లా నాయకులతో కలిసి యువత పోరు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ , వైసీపీఅంజినరెడ్డి , జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు కిషన్ చలపతి , బోర్ల అంజిన రెడ్డి,కో ఆప్షన్ భషీర్, %వఇ% ఎంపీపీ హనోక్ ,%వఇ% ఎంపీటీసీ లు మల్లన్న, మాధవ రెడ్డి,ముఖ్య నాయకులు మైదుగోళం రామంజి, బైరాపురం రవీందర్ రెడ్డి, కోడిపల్లి రమేష్ రెడ్డి, మానేంపల్లి రామాంజినేయులు, భాస్కర్ రెడ్డి, ఈడిగ శ్రీనివాసులు,కొండూరు రామకృష్ణారెడ్డి, నరసింహప్ప,కల్లూరు నాగిరెడ్డి, %హాజ% మండల యువకులు డీలర్ నరస, మాజీ స్కూల్ చైర్మన్ రామాంజి, చరణ్ రెడ్డి,మద్దిలేటి,వైస్ సర్పంచ్ లు అశోక్, వెంకటేష్, మండల ఎస్సీ సెల్ నాయన పల్లి తిప్పన్న, కంచిసముద్రం ఆనంద్, మామిడిమకులు శ్రీరాంరెడ్డి, రామాంజనేయులు,సిరివరం రవి,కుమార్, డ్రైవర్ జబి,కోడిపల్లి నరసింహప్ప,రుద్రప్ప,లేపాక్షి మైనారిటీ యువకులు అన్సార్, తంజీర్, చాంద్ భాష,కయుమ్, ముజహీద్, జమీర్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాల స్థావరాలపై ఎస్సై శివ శంకర్ దాడి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ – వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో ఆల్తూరుపాడు గ్రామ శివారులోని అడివిలో కోడిపందాలు నిర్వహిస్తున్నారని డక్కిలి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ కి సమాచారం అందడంతో వారు సిబ్బందితో కలిసి రైడ్ చేయగా అక్కడ కోడిపందాలు నిర్వహిస్తున్న ఏడుగురు వ్యక్తులు మూడు కోడిపుంజులు, 8150/- రూపాయలు నగదు, రెండు బైకులు, మూడు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగింది. వారందరిపై కేసు నమోదు చేయడమైనది ఎవరైనా సరే మండల పరిధిలో కోడిపందాలు, పేకాట నిర్వహించినట్లయితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ గురవయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, రవితేజ శివ పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలను కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.అనంతరం వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన లిఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచిన పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసి రాష్ట్రంలో అన్ని వర్గాలు సంతోషంగా ఉండాలన్నదే వైఎస్ఆర్సీపీ లక్ష్యమని,అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పరితపించే నాయకుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి అని అన్నారు...రాబోయే 2029 జరగబోయే ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి మళ్ళీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని దానికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్,గుంటక తిరుపతిరెడ్డి,మడతల కస్తూరి రెడ్డి,మితికాల గురవయ్య,సూరసాని మోహన్ రెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,పులి శాంతి, తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి,నాగమణి,గాయం బలరామిరెడ్డి, యక్కంటి శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ రసూల్,కటికల వెంకటరత్నం,మాణిక్యాలరావు,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సిరప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,దాదిరెడ్డి మాలకొండారెడ్డి,తూము కృష్ణారెడ్డి,పోలక సిద్ధారెడ్డి,స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి,గాలిబోయిన ధనుంజయ్,మద్ది తిరుపతయ్య,రహీం,ముల్లంగి శ్రీహరిరెడ్డి, నాగేంద్ర,మూలే గోపాల్ రెడ్డి, తాతపూడి సురేష్, నాగేశ్వరావు, భువనగిరి వెంకటయ్య, కుప్పనబోయిన వెంకటరామయ్య,యర్రబల్లి దేవరాజు,గంజి రవీంద్ర రెడ్డి,తాతపూడి నాని, మడతల వెంకటేశ్వర రెడ్డి,శ్యామల సాంబిరెడ్డి, సానికొమ్మి వెంకటేశ్వర రెడ్డి,ఖాసీం,సర్పంచ్ బాబు,కాకర్ల వెంకటేశ్వర్లు, జేమ్స్,ఏరువా వెంకటరెడ్డి,మహేంద్ర,వేసుపోగు గురుప్రసాద్, శివ,ముద్దా బాబు, వీరంరెడ్డి సురేష్ బాబు,కామిరెడ్డి వెంకటేశ్ రెడ్డి,దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, మితికాల వెంకట్,ఈర్ల శ్రీను, కంటూ కేశవ, మహిళా నాయకులు భారతి, షకీలా, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం..

## పోలవరం నియోజకవర్గ తేదేపా నాయకురాలు కొవ్వాసి జగదీశ్వరి



పోలవరం ప్రతినిధి, ( శుభోదయం న్యూస్): ఉచిత వైద్య శిబిరాలా ద్వారా అందించే వైద్య సేవలు అభినందనీయమని, ప్రతి గిరిజనుడు ఉచిత వైద్య శిభిరంలో అందించే వైద్య సేవలను తప్పకుండ సద్వినియోగం చేసుకోని ఆరోగ్యంగా ఉండాలని పోలవరం నియోజకవర్గ తేదేపా మహిళా నాయకురాలు కొవ్వాసి జగదీశ్వరి అన్నారు. పోలవరం మండలం చేగొండపల్లిలో బుధవారం ఐటిడిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఓఎన్జిసి సౌజన్యంతో గౌతమి నేత్రాలయ వైద్య నిపుణులతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కొవ్వాసి జగదీశ్వరి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజన్సీ



ప్రాంతంలో ప్రజారోగ్య సంరక్షణకు వైద్య శిభిరం నిర్వహించిన ఐసిడిఎస్ సంస్థ డైరెక్టర్ జి.అనిల్ కుమార్ కి, ఉచిత నేత్ర వైద్య జనరల్ వైద్య శిబిరం నిర్వహణకు సహాయ సహకారాలు అందించిన ఓ ఎన్ జి సి అధికారులకు గౌతమి నేత్రాలయ వైద్య నిపుణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాటివారికి సహాయం చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి వారిని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు. ఉచిత నేత్ర వైద్య శిబిరం సాధారణ సమస్యల వైద్య శిబిరం నిర్వహణ ద్వారా పలువురి ఆరోగ్య సంరక్షణకు సహాయపడటం ఎంతో మంచి పరిణామం అని అన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి గిరిజనులు విద్యలో రాణించి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతమి నేత్రాలయం వైద్యులు, సర్పంచ్ లు కలుం బాపిరాజు, జారం సీతారామలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ చాపర్ల వెంకటాచలం, చేగొండపల్లి నాయకులు కాటాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# యర్రంరెడ్డి చెన్నారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల




కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కనిగిరి పట్టణంలో హైకోర్టు లాయర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి గారి తండ్రి యర్రంరెడ్డి చెన్నారెడ్డి అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ విషయం తెలుసుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి,పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కనిగిరి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు..ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, జడ్పీటీసీ, కనిగిరి మండల అధ్యక్షులు మడతల కస్తూరిరెడ్డి,రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి,రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,పిసిపల్లి మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,మున్సిపల్ విభాగం అధ్యక్షులు సిరుప గోవర్ధన్ రెడ్డి,ప్రచార విభాగం అధ్యక్షులు దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే రాజశేఖర్ రెడ్డి,పసుపులేటి అరుణోధర్ తదితరులు పాల్గోని నివాళులర్పించారు.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్ల విజయయాత్ర 15వ సంవత్సరంలో అడుగుపెట్టి వేడుకలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):– వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్ల విజయయాత్రను పూర్తి చేసుకుని 15వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా, సింగరాయకొండ మండల కేంద్రంలోని కందుకూరు రోడ్డులో మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఎసి సభ్యులు, కొండేపి నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగరాయకొండ మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత సేవలందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరాయకొండ మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి పక్షపాత ధోరణికి నువ్వెరపోతున్న పంచాయతీ ప్రజలు

పెద్ద దోర్నాల మండల రిపోర్టర్-ఆవులయ్య (శుభోదయం న్యూస్): అవసరాలను తీర్చే నీటి ట్యాంకును పడగోడతామనటం ఎంతవరకు సబబు.పంచాయతీ అధికారులను ప్రశ్నించిన కడపరాజుపల్లె గ్రామస్తులు..పెద్ద దోర్నాల మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలోని కడపరాజుపల్లె గ్రామంలో నీటి సమస్య ఎక్కువ ఉండడంతో గ్రామ ప్రజలు పంచాయతీ కార్యదర్శి కి, సర్పంచ్ కి,మా గ్రామంలో మంచినీళ్లు లేవు అని తెలిపిన కూడా పట్టించుకునే నాధుడే లేడు.ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు గ్రామస్తులు చందాలు వేసుకొని స్వయంగా ఏర్పాటు చేసుకున్న రింగులతో మినీ నీటి ట్యాంకును అధికారులు తొలగించాలనుకోవటం ఎంతవరకు సబబు అని, కడపరాజుపల్లె గ్రామస్తులు పంచాయతీ అధికారులను ప్రశ్నించారు. బుధవారం కడపరాజుపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలోని ఏర్పాటు చేసుకున్న రింగులతో మినీ నీటి ట్యాంకును వెంటనే 2రోజులలో తొలగించాలని,లేని పక్షంలో తామే పంచాయతీ ఆధ్వర్యంలో తొలగిస్తామని పంచాయతీ అధికారులు నోటీసులు జారీచేసిన నేపథ్యంలో గ్రామస్తులు స్పందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా గ్రామంలో నీరు సమస్య ఎక్కువగా ఉంది మేము ఉదయం పొలానికి వెళ్తే సాయంత్రం వస్తాము అప్పుడు మాకు మంచినీళ్లు ఉండవు , అందువలన మా గ్రామంలోని ప్రజలు తమంతట తముగా చందాలు వేసుకొని నీటి ట్యాంకును ఏర్పాటు చేసుకున్నామని, అయితే కొందరు చెప్పుడు మాటలు విని మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్.శివ కోటేశ్వరరావు నీటి ట్యాంకును పడగొడతామని నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. మేజర్ పంచాయతీ కార్యదర్శి,మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడానికి వచ్చారా లేదా ఇబ్బందులు పెట్టడానికి వచ్చారా?గ్రామంలో ఉండే గ్రామస్తులకు గ్రామపంచాయతీ బైలాలు చట్టాలు తెలియవని,వారికి తెలిసిందల్లా నీటి ఇబ్బంది ఉన్నదని నీటి ఎద్దడిని ఎలా తొలగించుకోవాలి అనే దానిపై దృష్టి ఉంటుందని తెలియజేశారు. గ్రామస్తులకు ఉపయోగపడే ట్యాంకును కూల్చే ప్రతిపాదనను ఇప్పటికైనా మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు విరమించుకోవాలని,ప్రజలకు కనీస అవసరాలు అయినా నీరు , పారిశుద్ధ్యం విషయంలో పంచాయతీ అధికారులు సంవయనం పాటించాలని గ్రామస్తులు తెలిపారు.

## అన్ని దానాలలోకి అన్నదానం మిన్న తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం



ఒంగోలు, శుభోదయం న్యూస్: అన్ని దానాలలోకి అన్నదానం మిన్న అని తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) మాజీ అధ్యక్షులు, తెలుగుదేశం ఎన్ఆర్ఐ కన్వీనర్ కోమటి జయరాం అన్నారు. బుధవారం ఆయన ఒంగోలు అన్నవరప్పాడులోని శివం శరణాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు శరణాలయం నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు



చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శరణాలయంలో ఆశ్రయం పొందుతున్న అనాధలకు కోమటి జయరాం పండ్లు, వస్త్రాలు పంపిణీ చేసి అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపే అన్నదాన కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా నిర్వహించటం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఇటువంటి సేవా కార్యక్రమాలకు తానా, ఎన్ఆర్ఐల తరపున వీలయినంత సహకారాన్ని అందజేస్తామని అన్నారు. లి ఒంగోలు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మారెళ్ళ వివేకానంద మాట్లాడుతూ కోవిడ్, తుఫాను సమయంలో సైతం శివం ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి రోజు నిర్వహించారని ఇది ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం నిరుపేదల్కైన వెంకటేశ్వర్లు, చిట్టెమ్మల కంటి ఆపరేషన్ కోసం రు.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా కోమటి జయరాంను శివం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి శ్రీహరి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటి అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మాదాల కోటేశ్వర రావు, అనిత దంపతులు, వద్దినేని రామాంజనేయులు, మండవ రమ తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):రికార్డులను తనిఖీ చేసిన ఎస్పీ, పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలిహాజరైన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు,సదాశివనగర్ సిఐ సంతోష్నూతన పదవి బాధ్యతలు చేపట్టిన కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ ను బుధవారం ఉదయం సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో ఎస్పీకి ఎస్సై ఆంజనేయులు, ఎఎస్సై, కానిస్టేబులతో పాటు గౌరవ వందనం స్వీకరించడం జరిగింది. అటుపై రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వర త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో వీసబుల్ పోలీసులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, సదాశివ నగర్ సిఐ సంతోష్ పాల్గొనడం జరిగింది.

## వీరభద్ర స్వామి దివ్య వార్షికోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరణ



గుమ్మడిదల: (శుభోదయం న్యూస్) సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ బొంతపల్లి పరిధిలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారి దివ్య వార్షికోత్సవ గోడపత్రికగా ఆవిష్కరణ ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు 19న మొదలుకొని 27 నాడు ముగుస్తాయని, 23 నాడు అగ్నిగుండాలు, స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం 24 నాడు ఉంటుందని, దివ్య రథోత్సవం 25 నాడు జరుపబడునని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు చేకూరుస్తున్నామని ఆలయ కమిటీ సిబ్బంది తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు నిత్యన్నదానం ప్రతి అమావాస్యకి రుద్ర హెూమం పౌర్ణమి నాడు చండీ హెూమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ సిబ్బంది చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి ఉప్పల శశిధర్ ధర్మకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన పాలక మండలి ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సలహాలు సూచనలను తీసుకొని బ్రహ్మోత్సవాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు యాదగిరి గౌడ్, వీరస్వామి, పోతురాజు, ఆశ శ్రీనివాస్ గౌడ్, బజరంగ్ సింగ్, రాజు, కృష్ణ,కోటేశ్వర్ గౌడ్, భాస్కర్ గౌడ్, అశోక్ గౌడ్,సురభి నాగేందర్ గౌడ్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన వేణు శంకర్ యాదవ్, లక్ష్మీనారాయణ, గణేష్, మోహన్, రమేష్,ఆంజనేయులు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన బాలకృష్ణను పరామర్శించిన యువనేత ధనసరి సూర్య




మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు నిన్నటి రోజున రోడ్డు ప్రమాదం లో గాయపడిన జిల్లా ప్రచార కార్యదర్శి రమణక్కపేట సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ ను వరంగల్ లోని లాస్య హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అయన ను పరామర్శించి సర్జన్ డాక్టర్ గారితో మాట్లాడి సకాలంలో సరైన చికిత్స అందించాలి అని తగు సూచనలు చేసి పరామర్శించిన యువనాయకుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మంత్రి సీతక్క కుమారుడు ధనసరి సూర్య ఈ కార్యక్రమం లో....మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సంబశివారావు, సింగల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, మాజీ సర్పంచ్ లు కోరం అబ్బయ్య, సున్నం ఆనందం, ఎండీ సలీం ఖాన్, వేణు, రాజు, రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళా చట్టాలు కర్నాటి మత్స్యారాణి ఐద్వా మండల అధ్యక్షురాలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండావిష్కరణ, ఐద్వా పోరాటాల ఫలితంగా అనేక మహిళ చట్టాలను సాధించుకోవడం జరిగిందని ఐద్వా మండల అధ్యక్షులు కర్నాటి మత్స్యారాణి, పట్టణఅధ్యక్ష-కార్యదర్శులు శీలం ఇందిర, గర్దాసు నర్మదలు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వలిగొండ పట్టణ అధ్యక్షురాలు శీలం ఇందిర జెండావిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు కర్నాటిమత్స్యారాణి,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శీలం ఇందిర, గర్దాసు నర్మదలుమాట్లాడుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా 1981 లో ప్రజాస్వామ్యం,సమానత్వం స్త్రీ విముక్తి లక్ష్యంతో ఏర్పడిందని తెలిపారు.నాటి నుండి నేటివరకు44సంవత్సరాలుగా అనేక పోరాటాలను నిర్వహించిందని ఆ పోరాటాల ద్వారా స్త్రీలకు సమాన హక్కులు, విద్య తోపాటు ఆస్తి హక్కు, బాల్య వివాహాల నిషేదం, వరకట్న వేధింపుల నిరోధకానికి ఐపీసీ 498 సెక్షన్ అనేక పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని తెలిపారు స్థానిక సంస్థల్లో మహిళలకు 50 % రిజర్వేషన్లు కల్పిస్తున్న చట్టసభల్లో మాత్రం 33 శాతం రిజర్వేషన్లు అమలుజరుగుతున్నాయని అన్నింట సగం అయిన మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు నేటికీ మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురవుతున్నారని మహిళలపై దాడులు దౌర్జన్యాలు కొనసాగుతూనే ఉన్నాయని ఎన్ని చట్టాలు వచ్చినా అవి సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదని మహిళా హక్కుల పోరాటాల ద్వారానే సాధించుకోవడం జరుగుతుందని మహిళలందరూ పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈజెండాఆవిష్కరణ కార్యక్రమంలో ఐద్వా వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నర్మద, మండల సహాయ కార్యదర్శి దుబ్బ లత,మండల నాయకులు పట్టణ కమిటీ సభ్యులు, వేముల లలిత, కూర మంగమ్మ, నాగలక్ష్మి, పద్మ, రజిత, నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ కమిటీ ఎన్నిక



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కాలనీవాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ గౌరవ అధ్యక్షునిగా వాకిటి అనంతరెడ్డి, అధ్యక్షునిగా భీమిడి యాదిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా కోన్ వాకుల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా రచ్చ శ్రీనివాస్, కోశాధికారిగా మారోజు పోషణ చారి, సభ్యులుగా బత్తిని పాండు గౌడ్ ఎడ్ల నవీన్ రెడ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన తాను జడ్పిటిసి మరియు ఎన్ ఆర్ జె సి నిధులనుండి సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాలనీలో విధి లైట్స్ ఏర్పాటు చేయడంతో పాటు కాలనీలో కమ్యూనిటీ హాలుకు జెడ్పిటిసి నిధులను మంజూరు చేయించి పనులు జరుగుతున్నాయని కాలనీవాసుల అందరి సహకారంతో కాలనీ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నూతన కమిటీ కూడా కాలనీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఎన్నికైన కమిటీకి కాలనీవాసులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలుముల మల్లారెడ్డి, కణతాల అశోక్ రెడ్డి, మారోజు అనిల్ కుమార్, వేముల వెంకటేష్, కౌకుంట్ల బాల్ రెడ్డి, ఆరూరు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) : పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులై తమతో చదివే తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పి ఆనందపడిన శుభవేళ అందరు ఏంతో సంతోషంతో బుధవారం ప్రాథమిక పాఠశాల వలిగొండ యందు చూడచక్కని వస్త్ర ధారణతో విద్యార్థులు ఉపాధ్యాయులు గా స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్నారు. వివిధ రకాల అధికారులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులు చక్కని ప్రతిభతో వారి వారి పాత్రలను చాలా బాగా పోషించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయనైనది. అదేవిదంగా గతంలో ఈ పాఠశాల పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం చేయనైనది. ఈనాటి స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం లో కలెక్టర్ గా పడాల హరీష్ జిల్లా విద్యా శాఖాధికారిగాపోలేపాక ప్రణీత్ మండల విద్యాధికారిగా లగ్గోని లక్ష్మి నర్సింహ ప్రధానోపాధ్యాయులు గా బోనగిరి శ్రీనివాస్ చైర్మన్ గా బోనగిరి అక్షర ఇంకా కొంతమంది విద్యార్థులు వివిధ రకాలఉపాధ్యాయులు గా పాత్ర పోషించారు.ఇంకా ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ గోవిందమ్మఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, డెక్కెం విజయలక్ష్మి, ప్రశాంతి, ఉషా, కనకమ్మ మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): గత యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మూడోసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ ని యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా నియమించినట్లుగా యువజన కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్షులు ఉదయభాను చిబ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది,సయ్యద్ ఖలీద్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నియామక పత్రాన్ని విడుదల చేశారు. వారు మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఇంచార్జి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి బూతు స్థాయిలో కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా వారధి లాగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేపించడంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తానని నా మీద పెట్టిన నమ్మకాన్ని నిర్వర్తిస్తానని తెలియజేశారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాల నుండి యువజన కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయిలో పార్లమెంట్ స్థాయిల్లో మరియు రాష్ట్రస్థాయిలో పలు పదవులలో పనిచేసిన అనుభవం ఉంది గత 2023 శాసనసభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా మరియు 2024 భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేసి ఎన్నికల్లో కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలను నాయకులను సమన్వయపరిచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో హామీలను ఇంటింటి ప్రచార కార్యక్రమమును నడిపించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు. డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో రాష్ట్రంలో రెండవ స్థానంలోకి రావడం జరిగింది అని తెలియజేశారు.

## బొచ్చు అనిల్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు



పరకాల నియోజకవర్గం, (శుభోదయం న్యూస్) :ఈరోజు పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ బొచ్చు అనిల్ గారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ గారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి గారు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూరెల్ల సూర్యం, సోషల్ మీడియా రెండవ వార్డ్ ఇన్చార్జి బొచ్చు జెమిని, నాయకులు బొచ్చు రాజు తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండ మండలంలో "కొండా వర్సెస్ రేవూరి సంగెం గీసుగొండ ప్రజలకు అండగా ఉంటా..



వరంగల్ జిల్లా, మార్చి12(శుభోదయం న్యూస్): కొండా మురళి కార్యకర్తలను పరకాల నియోజకవర్గంలో ఇబ్బంది పెడితే సహించేది లేదని, సంగెం గీసుగొండ మండలంలో కొంతమంది అధికారులు నా అభిమానులను కార్యకర్తలను బెదిరిస్తున్నారని నా దృష్టికి వచ్చింది.తస్మాత్ జాగ్రత్త అని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అన్నారు.బుధవారం రోజున పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ..కొమ్మాల జాతరకు ప్రభబండి సిద్దం చేయాలని,హెూలీ రోజు జరిగే కొమ్మాల జాతరకు నిను వస్తున్న మీరు కూడా రండి అని పిలుపునిచ్చారు.హెూలీ రోజు సాయంత్రం నుండి తెల్లవారుజామున వరకు కొమ్మాల జాతరలోనే ఉంటానని అన్నారు.కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడొద్దని అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల నవీన్ రాజు,రడం భరత్ కుమార్,అల్లం బాలకిషోర్ రెడ్డి,వీరగొని రాజు కుమార్,అల్లం మార్రెడ్డి,డోలె చిన్ని-రాధ,నాయకులు బోనాల అశోక్,దౌడ్ సునీల్,బొల్లం శివ,దౌడ్



బాబు,కడిదెలా కట్టస్వామీ,మందాటి లక్ష్మారెడ్డి,రామరావు,శ్రీనివాస్ యాదవ్,చెవ్వ మొగిలి,మెట్టుపల్లి ఏలీయా,శంకర్ నాయక్,దబ్బేట సారంగం,ముప్పు నాగేష్,బొమ్మల స్వామీ,ఎల్లయ్య,యువ నాయకులు రేవంత్ రాథోడ్,బోడ హరి,ఉడుత అనిల్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేరు మార్చే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి నీల నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్) మార్చి 12 : జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు,తెవివి పూర్వ అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం పేరును మార్చి ఈశ్వరీబాయి యూనివర్సిటీగా మార్చాలనే ప్రక్రియను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు.ఉన్నత విద్యామండలి నుండి వచ్చిన ప్రతిపాదనను వర్సిటీ అధికారులు తిరస్కరించాలన్నారు.తెలంగాణ ఉద్యమకాలంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మాదిరిగా తెలంగాణలో కూడా ఉండాలని ఉమ్మడి జిల్లా ప్రజల కోరిక మేరకు విశ్వవిద్యాలయానికి తెలంగాణ పేరు పెట్టారని గుర్తు చేశారు.సుదీర్ఘ చరిత్ర కలిగిన తెలంగాణ పేరుతో ఏర్పడిన తెవివి పేరు మారిస్తే ఉపేక్షించేది లేదన్నారు.ఎన్నో ఉద్యమాలతో ఏర్పడిన యూనివర్సిటీ 500 పై చిలుకు ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది.ఇప్పటికీ రాష్ట్ర బడ్జెట్లో ప్రతీసారి యూనివర్సిటీ కి అరకొర నిధులు కేటాయిస్తూ మొండి చేయి చూపిస్తున్నారు,ఇలాంటి తరుణంలో యూనివర్సిటీ పేరుని మార్చి దాని ఉనికిని పోగేట్టే చర్యలు మానుకోవాలని,అధిక బడ్జెట్ కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్,రంజిత్,సత్యం,మధు,అరవింద్,దరాంసింగ్, ఈశ్వర్,శ్రీరామ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండ రాకతో పరకాలలో పులకరించిన ప్రభంజనం





తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్రావు రాకతో నాయకులకు కార్యకర్తలు ప్రజలకు కొండ అంటే పేదలకు అండగా ఆపద అంటూ వచ్చిన వారికి నేనున్నానంటూ అండగా ఉండే ప్రజలకు ధైర్యాన్ని నింపే కొండ దంపతులు వారికి గీసుకొండ మండలంలో కొండా మురళీధర్ రావుకి బ్రమరాథం పట్టడం జరిగింది ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని తెలియపరచడం జరిగింది.

## స్వశక్తి మహిళలు,

## శ్రీనిధి రుణాలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలి

# అదనపు కలెక్టర్ రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్– తిరు, (శుభోదయం న్యూస్) : స్వశక్తి మహిళలు, స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ అరుణ శ్రీ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో రామగుండ%శీ% పట్టణ సమాఖ్య ప్రతినిధులు, ఆర్ పి లతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ ప్రతి సమాఖ్యలో అర్హులందరూ స్త్రీనిధి రుణాలను పొందేలాఅన్ని సంఘాలకు ఇ కె వై సి లు ముందుగానే తయారు చేయాలన్నారు.అన్ని సంఘాల పొదుపు ఖాతాలు ముందుగానే ఆన్ లైన్ అప్ డేట్ చేయించాలని అన్నారు. ఈ సమావేశం లో డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్ స్త్రీనిధి రీజినల్ మేనేజర్ దుర్గ ప్రసాద్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ మౌనిక, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.



## 35వ డివిజన్లో రోడ్ల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బలు పడుతున్న ప్రజలు

## వేల్పుల కుమారస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు





గోదావరిఖని టౌన్ రిపోర్టర్ – సురేష్, (శుభోదయం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం గోదావరిఖని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10 నుండి 25 వ తేదీ వరకు పోరుబాట కార్యక్రమం పలు డివిజన్ లలో నిర్వహించి ప్రజా సమస్యలు అధ్యయనం చేయాలని,సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25 న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలి నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా సిపిఎం పోరుబాట బృంద నాయకులు వేల్పుల కుమారస్వామి ఆధ్వర్యంలో 35వ డివిజన్ లో నిన్న ప్రారంభమైన పోరుబాట కార్యక్రమం 2వ రోజు కొనసాగింది. ఈ క్రమంలో డివిజన్ లోని సిక్ హాస్పిటల్ వేనుక బస్తీలో ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇందులో ప్రధానంగా డివిజన్ లో అనేక గల్లీలల్లో రోడ్ల మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తీసి కుండీలు కట్టి రోడ్లు వేయలేదు. దీంతో నడవడానికి, మోటార్ సైకిల్, ఆటోలు వెళ్ళలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా వర్షం వస్తే పైనుండి వచ్చే వర్షం నీరు, డ్రైనేజీ నీరు నేరుగా ఇండ్లలో వచ్చి చేరుతుందని ఆ నీళ్లను ఎత్తి పోయలేక పోతున్నామని, రోగాల బారినపడుతున్నామని, ఓట్లు వేయించుకుని గెలిచిన కార్పొరేటర్లు గానీ, అధికారులు గానీ పట్టించుకోవడం లేదని అక్కడి ప్రజలు సిపిఎం బృందానికి చెప్పుకోవడం జరిగింది.డివిజన్ లో రోడ్ల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాడుతుందనిఅందులో భాగంగానే డివిజన్ లో సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని అన్నారు.ఈనెల 25 న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని డివిజన్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుబాట బృంద సభ్యులునేర్వట్ల నర్సయ్య, ఫైముద, పీర్ మహ్మద్, రంగన్న, ఎం.రాజయ్య, ఎం.దీప, బి.మహేశ్వరి, బి.సతీష్, పి.రమేష్ లలో పాటు బస్తీ వసూలు పాల్గొన్నారు.

# గుగులోత్ రవీందర్ నాయక్ డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ వరంగల్



కడిదెల రామారావు, (శుభోదయం న్యూస్) : బీఆర్ఎస్‌కు కేటీఆర్ మాటలే చేటు కేటీఆర్ అన్యాపదేశంగా చేస్తారో లేకపోతే ఉద్దేశపూర్వకంగా చేస్తారో కానీ ఆయన మాటల్లో అహంకారం టన్నుల కొద్దీగా బయటపడుతుందని రాజకీయవర్గాలు విశ్లేషిస్తూ ఉంటాయి. ఆయన మాట తీరు కూడా అలాగే ఉంటుంది. అది ఆత్మవిశ్వాసం అని ఆయన అనుకుంటారో తమ మీద నమ్మకాన్ని తాము వ్యక్తం చేసుకుంటున్నామని అనుకుంటారో కానీ ఆయన మాటలన్నీ ఎదుటి వారితో పోలిస్తే చాలా చిన్న వాళ్లని చెబుతూ ఉంటారు. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. తాడి తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడొకడుంటాడని కేటీఆర్ ఇంకా అర్థం చేసుకోలేపోతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది ప్రజాస్వామ్యంలో స్థాయిలు నిర్ణయించేది ప్రజలే. సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఉన్నారు. ఇవి అసలైన స్థాయిలు. ప్రజలు నిర్ణయించిన రేంజ్‌లు. ఈ పరిధే అధికారికం. తాము ఊహించుకున్నది కాదు. ప్రతిపక్ష హోదా ప్రజలు ఇచ్చినప్పుడు వారి కోసం పని చేయాలి అంతే కానీ ముఖ్యమంత్రిది నా రేంజ్ కాదు అనడం స బాబు కాదు ఇతరులంటే ఎందుకంత చులకన కేటీఆర్ కెసిఆర్ తస్మా జాగ్రత్త ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి వెళ్లిన సమయంలో దాసోజు శ్రవణ్ పిలిస్తే పలకలేదని ఇతరులతో మాట్లాడుతున్నాడని చెప్పి అదో రకమైన ఫేస్ ఫీలింగ్ పెట్టి గట్టిగా కొట్టి పిలవడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇదంతా యాటిట్యూ?డ్ మ్యాటర్స్ గా మిగిలిపోతాయి.రాజకీయాల్లో అహంకారం పతనానికి మొదటి మెట్టు బయట ఎక్కడైనా ఎవడైతే రాజకీయాల్లో మాత్రం సొంతంగా వారిచ్చిన హోదాను తమ కష్ట ఫలితం అనుకుని ఇతరుల్ని ..ఇతర ప్రాంతాల్ని కించ పరిస్తే ఆ ప్రజలు కూడా సహించరు. ఎందుకంటే ఆ అహంకారానికి తామే బాధ్యులం అనుకుంటారు. కేటీఆర్ లాంటి ఎంతో భవిష్యత్ ఉన్న నేతలు దీన్ని గుర్తించాల్సి ఉందేమో.

## నూతన నామినేటెడ్ మెంబర్ కు శుభాకాంక్షలు టిడిపి నేతలు

## ప్రమాణ స్వీకారం చేసిన బానుక నర్మద మల్లికార్జున్



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), మార్చి 12: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నామినేటెడ్ మెంబెర్ గా ఎన్నికైన నర్మదా భానుక మల్లికార్జున్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనగాం నర్సింగరావు, మధుసూదన్ రావు, అశోక్ యాదవ్, ఎస్.కే బాబు, అనురాధ, ప్రతాప్, రవీందర్, డి.ఆర్ శ్రీనివాస్, శేఖర్, ఆనంద్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో పేద ప్రజలు నివసించే కాలనీ, బస్తిలలో సమస్యలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## కొండా మురళి రాకతో పులకరించిన పరకాల గడ్డ



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా కొమ్మాల స్టేజిపై హాట్ కామెంట్స్ వరంగల్ నర్సంపేట రహదారిపై ఐదు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు. ఈరోజు బుధవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో మాజీ ఎమ్మెల్సీ శ్రీ కొండా మురళీధర్ రావు గారు వారి సొంత మండలం అయినా గీసుకొండ లోని శుక్రవారం జరగబోయే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహా జాతరను దృష్టిలో ఉంచుకొని ఈరోజు గీసుకొండ మండలానికి చేరుకొని మొదట కొనయమాకుల స్టేజి పైన డోలే చిన్ని ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు తర్వాత మునుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై కార్యకర్తలకు అభిమానులకు దిశా నిర్దేశ



చేశారు తర్వాత వీరగోని రాజ్ కుమార్ రడం భరత్ అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో మనుగొండ నుండి కొమ్మాల వరకు భారీ ర్యాలీతో బయలుదేరి కొమ్మాల స్టేజి పైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు కొండా దంపతుల అభిమానులకు ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని గీసుకొండ అంటే నా సొంత మండలం అలాగే సంగెం మండలం కూడా నా సొంత మండలం లాగానే చూసుకుంటామని ఎల్లవేళలా ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు మరియు కొండా దంపతుల అభిమానులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కడిదల కట్టస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సంగెం మండలం మరియు 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

# బీర్కూర్ లో మొదలైన హెూలీ పండగ



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో మొదలైన హెూలీ పండగ మొదటగా గ్రామ పెద్దలతో ఆనవాయితీగా వస్తున్న మాలిపాటెల్ ఆధ్వర్యంలో కామదాహనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్థుల ఆధ్వర్యం లో కామ దహనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామపెద్దలు రఘు, విజయ్ ప్రకాష్,అవారి గంగారం,యామ రాములు,రచప్ప,రాజు పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఎల్పీ మీటింగ్ లో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్



రామగుండం మండలం రిపోర్టర్– తిరు, (శుభోదయం న్యూస్) ప్రజా పాలనలో ఉజ్వల పునర్ నిర్మాణం దిశగా తెలంగాణ రాష్ట్రం వడివడిగా అడుగులు వేస్తోంది. అన్నీ రంగాల్లో అద్భుత ప్రగతికి గొప్ప బాటలు వేసుకుంటోంది.ఆర్థిక కష్టాలను అధిగమిస్తూ గత పాలకుల పాపాలను పరిష్కరిస్తూ ఆకాశమే హద్దుగా వృద్ధిని సాధించే విశ్వాసాన్ని ప్రదర్శిస్తోంది.ఈ రోజు ఉమ్మడి సభలను ఉద్దేశించి గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ గారు చేసిన ప్రసంగం సకల జన సంక్షేమం సమస్త రంగాల అభివృద్ధిని నిజాయితీగా, నిష్పాక్షికంగా ప్రజా కోణంలో వెల్లడించింది.

## బీర్కూర్ అట్టహాసంగా సన్ రైజ్ స్కూల్ అన్యువల్ డే ప్రోగ్రాం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో సన్ రేజ్ స్కూల్ లో ఘనంగా అన్యువల్ డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముందుగా పాఠశాల లో పలు కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమెంటో మెడల్ ద్వారా సత్కరించిన అధికారులు మరియు ఉపాధ్యాయులు అనంతరం విద్యార్థులు చేసిన నాట్యం మరియు విద్యార్థులు పడిన పాటలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎంఇఓ వెంకన్న,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్,ఫోక్ సింగర్ దేవగౌడ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తలిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు




గోదావరిఖని టవర్ రిపోర్టర్– సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖనిలోబుధవారం రోజున దాదాపు ఉదయం 8 గంటల సమయంలో 5 ఇన్ క్లైన్, గోదావరిఖని కాలువ వద్ద అక్రమంగా తరలిస్తున్న,79.50 క్వింటాలు (160 బస్తాలు)3,08,100 విలువ గల పిడిఎస్ బియ్యాన్ని డీ సీ ఎం తో సహా,సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ జి. రవీందర్ వాహనాన్ని పట్టుకొని,అక్రమంగా ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని తక్కువ ధరకు కొని,ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నించి, ప్రజలను మరియు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న రాచర్ల రమేష్,దేశెట్టి మారుతి, ఎల్లంకి వీరన్,ఓదెల మహేందర్ లపై ఫిర్యాదు ఇవ్వగా,కేసు నమోదు చేసి విచారించడం జరుగుతుంది.ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలు ఎవరు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

## ఘనంగా భానుక నర్మద మల్లికార్జున్ ప్రమాణస్వీకారం హాజరైన ఎంపీ ఈటెల, బోర్డు బ్రిగేడియర్, సీఈవో






తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్), మార్చి 12: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలిగా భానుక నర్మదా మల్లికార్జున ప్రమాణ స్వీకారం ప్రభంజనం సృష్టించింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ హాజరయ్యారు. డివిజన్ లోని వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో కంటోన్మెంట్ కార్యాలయం వరకు భాజాపా శ్రేణులు ర్యాలీగా ఘన స్వాగతం పలికారు. 1వ.2వ, 6వ, 8వ బిజెపి డివిజన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో ప్రమాణ స్వీకారానికి బయలుదేరారు. కంటోన్మెంట్ బోర్డు బ్రిగేడియర్, సీఈవో మధుకర్ నాయక్, ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ల సమక్షంలో బానిక నర్మద మల్లికార్జున ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారానికి పార్టీలకు అతీతంగా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ సభ్యురాలిగా భానుక నర్మదా ఎంపిక అవడం శుభ పరిణామమని అన్నారు. కేంద్ర రక్షణ శాఖ ఆధీనంలో ఉండే కంటోన్మెంట్ బోర్డుకు మహిళను నామినేటెడ్ సభ్యురాలుగా ఎన్నుకోవడం దేశంలోనే ప్రథమనీ అన్నారు. కంటోన్మెంట్ లో నెలకొన్న రహదారులు, డ్రైనేజీ, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం నుండి నిధులు తీసుకురావడంలో నామినేటెడ్ సభ్యురాలు పాత్ర కీలకంగా మారనుందని అన్నారు. త్వరలోనే కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు వస్తాయని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వంశ తిలక్, కార్పొరేటర్ దీపిక, బిజెపి నాయకులు బి.ఎన్ శ్రీనివాస్, 1వ డివిజన్ అధ్యక్షుడు జైపాల్ రాకేష్, రెండవ డివిజన్ అధ్యక్షుడు మందుల శ్రావణ్, 6వ డివిజన్ అధ్యక్షుడు ప్రతిక్ జైన్, 150 డివిజన్ బిజెపి అధ్యక్షుడు జితేంద్ర గుప్తా, బిజెపి పార్టీ నాయకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు వితరణ




మధిర ఇంచార్జి, (శుభోదయం న్యూస్) మార్చి 12: అంబేద్కర్ సేవ సమితి ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం పమ్మి ,గందసిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు వితరణ చేశారు.... ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి బాధ్యులు గుండ్ల రాంబాబు , గుదిది పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు...మంచి మార్క్స్ సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాన్నారు అన్నారు... ఉత్తమ మార్క్స్ సాధించిన విద్యార్దులకు అంబేద్కర్ సేవా సమితి అండగా ఉంటుందని అన్నారు...ఈ కార్యక్రమంలో పమ్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాదు , గందసిరి ప్రధానోపాధ్యాయులు పద్మవతి పాఠశాల ఉపాధ్యాయులు ఇందిరా సుందరి, భాస్కరరావు, శ్రీను, నాగమణి, నరసయ్య , అదం, పమ్మి ఉపాధ్యాయుల మీరావాలి,బ్రమ్మం, నిర్మల, నరేష్, రాయబారపు ఉపేందర్,పమ్మి పూర్వ విద్యార్దులు శేఖర్, నరేష్ పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఎదురుదెబ్బ



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఎదురుదెబ్బ తగిలింది. షేక్ హసీనా ఆస్తుల సీజ్‌కు ఢాకా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. షేక్ హసీనాతో పాటు, ఆమె కుటుంబ సభ్యుల ఆస్తులను కూడా సీజ్ చేయాలని ఢాకా కోర్టు ఆదేశాలిచ్చింది. దీంతో బ్యాంక్ అకౌంట్లను అధికారులు సీజ్ చేయనున్నారు. గత ఏడాది ఆగస్ట్‌లో బంగ్లాదేశ్‌లో అల్లర్లు చెలరేగగా, భారీ హింస చోటుచేసుకుంది. దీంతో ప్రధాని పదవికి రాజీనామా చేసిన ఆమె.. భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలో హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించేందుకు ఆ దేశం చాలా ప్రయత్నాలు చేసింది. ఆమె పాస్ పోర్టును కూడా రద్దు చేసింది. హసీనాను తమ దేశానికి పంపించాలని భారత ప్రభుత్వానికి బంగ్లాదేశ్ కూడా లేఖ రాసింది. అయితే, తాజాగా ఢాకా కోర్టు హసీనా, ఆమె బంధువుల ఆస్తులు, బ్యాంక్ ఖాతాలను సీజ్ చేయాలని ఆదేశించింది. కాగా, భారత్‌లో తలదాచుకుంటున్న షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించడమే తమ తొలి ప్రాధాన్యత అని ఆ దేశ ప్రభుత్వం ఇటీవల ఉద్ఘాటించింది. హసీనాను విచారించేందుకు ప్రయత్నాలను కొనసాగిస్తామని దేశ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ ప్రెస్ కార్యదర్శి షఫీకుల్ ఆలం తెలిపిన సంగతి తెలిసిందే. "హసీనా పార్టీ అవామీ లీగ్ భవితవ్యంపై నీడలు కమ్ముకున్నాయి. ఆ పార్టీ దేశ రాజకీయ ముఖచిత్రంలో ఉండాలా, వద్దా అనేది ప్రజలతో పాటు ఇతర పార్టీలు నిర్ణయిస్తాయి. హత్యలు, అదృశ్యాలు, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడాల్సిందే" అంటూ ఆయన నొక్కి చెప్పారు. హసీనా ప్రభుత్వం మానవాళిపై నేరాలకు పాల్పడుతోందంటూ ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయం ఇచ్చిన నివేదికను ఉదాహరించారు. ఈ నేపథ్యంలో హసీనాను అప్పగించే విషయమై భారత్‌పై ఒత్తిడి పెరిగిందన్నారు.ఐ

## అమెరికా మద్యంపై 150 శాతం సుంకం విధిస్తున్న భారత్




న్యూయార్క్ : ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై భారీగా సుంకాల్ని విధించారు. ఈ సుంకాలపై కెనడా, భారత్ వంటి దేశాల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మద్యంపై భారత్ భారీగా పన్నులను విధిస్తోందని వైట్‌హైస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లివిట్ తెలిపారు. అమెరికా ఉత్పత్తులపై వివిధ దేశాలు విధిస్తున్న సుంకాలకు సంబంధించిన గణాంక వివరాలను ఆమె మీడియాకు వెల్లడించారు. తాజాగా ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 'అమెరికా మద్యంపై భారత్ 150 శాతం పన్నులు విధిస్తోంది' అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు కెనడాతో అమెరికాకు జరుగుతున్న ట్రేడ్ వార్ గురించి ప్రశ్నించగా.. ఆమె స్పందించారు. అమెరికాను, ఈ దేశానికి చెందిన హార్డ్ వర్కింగ్ అమెరికన్లను కూడా కెనడా మోసం చేస్తోంది. వారిపై కెనడా సర్కారు అత్యధిక స్థాయిలో టారిఫ్‌లు వసూలు చేస్తోంది. అమెరికాకు చెందిన చీజ్, బటర్‌పై 300 శాతం సుంకాన్ని కెనడా వసూలు చేస్తోంది. ప్రముఖంగా కెనడా, భారత్, జపాన్‌లు అమెరికా ఉత్పత్తులపై భారీగా సుంకాన్ని విధిస్తున్నాయి అని ఆమె తెలిపారు.

## ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్



తెలంగాణ : ఈ నెల 19 న తెలంగాణ బడ్జెట్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ నెల 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. 14 న హెూలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవును ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ జరగనుంది.

## ఈ నెలాఖరులో అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత్ పర్యటన




వాషింగ్టన్ : అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ ఈ నెలాఖరులో భారత్‌లో పర్యటించనున్నారని అమెరికా మీడియా వర్గాలు పేర్కొన్నాయి. జెడి వాన్స్‌తోపాటు ఆయన భార్య ఉషా వాన్స్ (సెకండ్ లేడి)తో కలిసి భారత్ పర్యటనకు వెళ్ళనున్నారని అమెరికన్ వెబ్ మీడియా పొలిటికో తాజాగా నివేదించింది. ఉషా వాన్స్ భారతి సంతతి మహిళ. ఆమె తల్లిదండ్రులు క్రిష్ చిలుకూరి, లక్ష్మీ చిలుకూరి 1970లో భారత్ నుంచి అమెరికాకు వెళ్లి స్థిరపడ్డారు. అయితే ఆమె భర్త జె.డి వాన్స్ ఉపాధ్యక్ష బాధ్యత చేపట్టిన తర్వాత ఆమె మొట్టమొదటిసారిగా భారత్‌లో పర్యటించనున్నారు. కాగా, అమెరికా ఉపాధ్యక్షుడుగా వాన్స్ బాధ్యతలు చేపట్టిన తర్వాత గత నెలలో ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో ఆయన పర్యటించారు. వాన్స్ ఈ నెలలో రెండో విదేశీ పర్యటనలో భాగంగా భారత్ వెళ్లనున్నారని మీడియా పేర్కొంది.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..
## బీఏసీలో మేం చేసిన డిమాండ్స్ ఇవే





హైదరాబాద్: చంద్రబాబు ప్రభుత్వం నీళ్లు తరలిస్తుంటే రేవంత్ సర్కార్ చోద్యంగా చూస్తోందని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఇదే అంశంపై చర్చించాలని తెలంగాణ అసెంబ్లీ బీఏసీ సమావేశం లో డిమాండ్ చేసినట్లు చెప్పారు. అసెంబ్లీలో స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. అనంతరం హరీష్ రావు మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు.. అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవటంపై అభ్యంతరం తెలిపాం ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా స్పీకర్‌ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తాం. సంఖ్యా బలాన్ని బట్టి బీఆర్ఎస్‌కు సభలో సమయం ఇవ్వాలని కోరాం. తమ విజ్ఞప్తికి అంగీకారం తెలిపారు. రైతాంగ సమస్యలు, తాగు సాగు నీటి సమస్యలపై చర్చించాలని కోరామని.. వివిధ (సుంకిశాల,పెద్దవాగు కొట్టుకుపోవడం,ఎస్ ఎల్ బీసీ ప్రమాదం) ప్రాజక్టులు కూలిపోవటంపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేమన్నారు. మంత్రులు సభకు ప్రిపేర్ అయ్యి రావాలని కోరామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు చెప్పారు. నదీ జలాల వినియోగంలో విఫలం రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఏసీలో చెప్పామన్నారు. ఏపీ నీళ్ళు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందని విమర్శించారు. బిల్లులు చెల్లింపుకు 20 శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరినట్లు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలని, బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచటంపై చర్చించాలని కోరినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును కూలిన పిల్లర్‌ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీఏసీలో చెప్పామన్నారు. నిరుద్యోగభృతి, జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించాలని బీఏసీలో కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు.

# ఈసీకి జ్ఞానోదయం ఎప్పుడు




తటస్థతకు తిలోదకాలొదిలి అవకతవకలకు అసలైన చిరునామాగా మారిన ఎన్నికల సంఘం(ఈసీ) సిగ్గుపడాల్సిన విషయమిది. ఆరోపణలొచ్చినప్పుడూ, ఫిర్యాదులందినప్పుడూ మౌనంతోనో, దబా యింపుతోనో తప్పించుకోజూస్తున్న ఈసీపై సోమవారం పార్లమెంటు ఉభయసభలూ దద్దరిల్లాయి. మహారాష్ట్రలో వోటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ ఆరోపణలు చేసి మూణ్ణెల్లవుతోంది. నెల క్రితం కూడా ఆ పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ మీడియా సమావేశంలో ఈసీపై అభియోగాలు మోపారు. అయిదు నెలల వ్యవధిలో కొత్తగా 39 లక్షలమంది వోటర్లు ఎలా పుట్టుకొచ్చారని ప్రశ్నించారు. అవి ఆధార రహితం, తప్పుదోవ పట్టించే అభాండాలని చెప్పటం తప్ప నిర్దిష్టంగా ఫలానా చోట ఏం జరిగిందో, వోటర్ల సంఖ్య పెరగటానికి కారణమేమిటో వివరించే ప్రయత్నం ఈసీవైపు నుంచి లేదు! అటు బెంగాల్‌లో ఈ మాదిరి అవకతవకలే బయటపడి ఆ సంస్థ పరువు బజారుపాలు చేశాయి. వోటర్ల జాబితా అవకతవకలతోపాటు నకిలీ వోటరు కార్డులు రాజ్యమేలుతున్నాయని తృణమూల్ ఫిర్యాదు చేస్తే మూడు నెలల్లో సరిచేస్తామన్న జవాబొచ్చింది. వెనువెంటనే దర్యాప్తు చేసి దీనివెనక జరిగిందేమిటో తేల్చిచెప్పడానికి బదులు సరిచేస్తామనటంలో మర్మమేమిటి? అక్కడే కాదు... హరియాణా, గుజరాత్, ఒడిశా, యూపీల్లో సైతం ఇలాగే జరిగిందని విపక్ష సభ్యులు ఆరో పించారు. ఇటీవల ఎన్నికలు జరిగిన ఢిల్లీలోనూ ఇదే తంతు నడిచిందని ఆప్ ఆరోపణ. రాజ్యాంగ సంస్థగా ఎంతో హుందాగా, నియమ నిబంధనలకు లోబడి పనిచేయాల్సిన సంస్థ ఇలా అడుగడు గునా కంతలతో, లోపాయికారీ వ్యవహారాలతో ఎన్నికలు జరిపించటం సిగ్గుచేటు కాదా? ప్రజాస్వామ్యంలో ఎన్నికల నిర్వహణ నిష్టగా నిర్వహించాల్సిన క్రతువు. అది కాస్తా ఈమధ్య కాలంలో నవ్వుల పాలవుతున్న వైనం కనబడుతున్నా తనకేం సంబంధం లేనట్టు ఆ సంస్థ ప్రవర్తి స్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో నిరుడు ఎన్నికల సందర్భంగా కేంద్రంలోని అధికార ఎన్డీయే కూటమితో కొత్తగా చుట్టరికం కుదిరిందన్న ఏకైక కారణంతో అప్పటి విపక్ష నాయకులు చెప్పినట్టల్లా అధికారు లను బదిలీలు చేశారు. పర్యవసానంగా ఇతర జిల్లాల్లో జరిగిన దారుణ ఉదంతాల సంగతలా ఉంచి పల్నాడు ప్రాంతం ఎంతటి హింసను చవిచూసిందో, ఎన్ని గ్రామాల ప్రజలు ఇళ్లూ వాకిళ్లూ వదిలి ప్రాణభయంతో పారిపోయారో మీడియా సాక్షిగా వెల్లడైంది. పోలింగ్ కేంద్రాల దురాక్రమణ, తెల్లారుజాము వరకూ పోలింగ్ తంతు కానివ్వటం వంటి అరాచకాలకు అంతులేదు. సాయంత్రం గడువు ముగిసే సమయానికి పోలింగ్ కేంద్రం గేట్లు మూసి ఆ ఆవరణలో ఉన్నవారికి మాత్రమే స్లిప్‌లిచ్చి వోటు వేయటానికి అనుమతించాలని నిబంధనలు చెబుతున్నాయి. క్యూలో చిట్టచివర గేటు దగ్గర ఉన్నవారికి ఒకటో నంబర్ స్లిప్ ఇవ్వటంతో మొదలెట్టి బూత్ సమీపంలో ఉన్నవారికి ఆఖరి స్లిప్ ఇవ్వాలి. ఓటేశాక ఆ స్లిప్‌లు భద్రపరచాలి. సీసీ టీవీ ఫుటేజ్‌లు భద్ర పరచాలి. ఇదంతా జరిగిందా? పోలింగ్ ముగిసిన నాలుగురోజుల తర్వాత 12.5 శాతం వోటింగ్ పెరిగినట్టు చూప టానికి ఈసీ ఏమాత్రం మొహమాట పడలేదు. ఇదంతా ఎక్కడ బయటపడుతుందోనన్న కంగా రుతో పరాజితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించే సమయానికే ఈవీఎంల డేటా ఖాళీ చేశారు. వీవీప్యాట్ స్లిప్‌లు ధ్వంసం చేశారు. ఈవీఎంలలో రికార్డయిన ఓట్ల లెక్కలు బయటకు తీసి, అవి వీవీప్యాట్ స్లిప్‌లతో సరిపోల్చాలని కోరితే డమ్మీ గుర్తులతో కొత్తగా నమూనా వోటింగ్ నిర్వహించ టానికి సిద్ధపడ్డారు! ఇక భద్రపరిచిన ఈవీఎంలలో చార్జింగ్ ఎలా పెరుగుతుందో ఇంతవరకూ చెప్పలేకపోయింది. వీటిపై వైఎస్సార్ కాంగ్రెస్ నిలదీస్తే జవాబివ్వటానికి ఈసీకి నోరు పెగలదు. పార్లమెంటులో ఇంత దుమారం రేగాక డూప్లికేట్ కార్డులపైనా, వోటర్ల జాబితా అవకతవక లపైనా సాధికారికంగా, పద్ధతిగా జవాబివ్వడానికి బదులు వేరే మార్గం ఎంచుకుంది. 'ఈసీ వర్గాలు' అనే పేరుతో ఒక వివరణ బయటికొదిలింది. ఆ సంస్థ తనను తాను ఏమనుకుంటున్నదో గానీ ఇలా మీడియాకు లీకులివ్వటం మర్యాదైన సంగతి కాదు. ఒక పార్టీయో లేదా ప్రభుత్వమో తమ ఆలోచనలపై ప్రజాస్పందనేమిటో తెలుసుకోవటానికి లీకులిస్తుంటాయి. దాని ప్రయోజనం దానికుంటుంది. కానీ ఈసీ అలా చేయటంలో ఆంతర్యమేమిటి? ఉదాహరణకు డూప్లికేట్ వోటర్ కార్డులు వారసత్వపు సమస్యగా తేల్చిచెప్పింది. 2008-13 మధ్యే ఈ కార్డులు జారీ అయ్యాయన్నది. అదే నిజమనుకుంటే ఆ సంగతి ఈసీకి ఎప్పుడు తెలిసింది? తెలిశాక తీసుకున్న చర్యలేమిటి? ఇన్నాళ్లూ సరిచేయక పోవటానికి కారణాలేమిటి? అధికారికంగా ఇలాంటి తెలివితక్కువ జవాబు లిస్తే మరిన్ని ప్రశ్నలు వచ్చిపడతాయన్న భయంతోనే ఆ సంస్థ లీకులతో సరిపెట్టింది. ఎంతకాలం ఈ దాగుడుమూతలు? ఎన్నాళ్లు ఈ అవకతవకలు? ఎన్నికల ప్రక్రియపైనా, వివిధ దశల్లో చోటుచేసుకున్న అక్రమాలపైనా ఫిర్యాదులొస్తే నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుని ఇప్పుడు పార్లమెంటులో పెద్ద రాద్ధాంతం జరిగాక లీకులివ్వటం, అవి మరిన్ని సందేహాలకు తావీయటం అప్రదిష్ట కాదా? ఇందువల్ల తమ విశ్వసనీయత దెబ్బతింటుందన్న ఇంగితజ్ఞానం కూడా లేదా? ఓడిన రాజకీయ పార్టీలు మాత్రమే కాదు... సాక్షాత్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన ఎస్‌వై ఖురేషీ సైతం గతంలోనూ, ఇప్పుడూ కూడా అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్నికల సంఘం తీరు సవ్యంగా లేదన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతున్నదని హెచ్చరించారు. కనుక ఆ సంస్థ ఇప్పటికైనా పారదర్శకతతో వ్యవహరించటం నేర్చుకోవాలి. తప్పును తప్పుగా ఒప్పుకొనే నిజాయితీ ప్రదర్శించాలి. లేనట్టయితే ప్రజానీకం దృష్టిలో దోషిగా మిగలక తప్పదు.

# కొత్త నిబంధనల దారెటూ




పైనుండి నరుక్కొచ్చే పనిలో బీజేపీ ఉంది. అందుకు యూజీసీని వాడుకుంటోంది. యూనివర్సిటీల్లో కుల వివక్షపై ఏనాటి నుండో చర్చ ఉన్నా రోహిత్ వేముల, పాయల్ తడ్వీల ఆత్మహత్య తర్వాత దేశంలో ఇది తీవ్రమయ్యింది. 2012 నాటి థోరట్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తుండగా, సంఘ్‌పరివార్ కనుసన్నల్లో రూపొందించిన కొత్త నిబంధనలు అమలు చేయడానికి యూజీసీ ప్రయత్నిస్తోంది. కడుపు కోతకు గురైన తల్లులేమో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. యూనివర్సిటీల్లోని కులవివక్షను తట్టుకోలేక రోహిత్ వేముల, పాయల్ తడ్వి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు అప్పట్లో దేశం యావత్తును శోక సంద్రంలో ముంచేశాయి. తమలా మరే తల్లీ కడుపు కోతకు గురికాకూడదని వారి తల్లులు పోరాటానికి దిగారు. అందులో భాగంగానే 2019 ఆగస్టులో విద్యాసంస్థల్లో వివక్షను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని కొన్ని డిమాండ్లను రూపొందించి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వీటిలో అత్యంత ముఖ్యమైనది 2012లో యూజీసీ రూపొందిం చిన నిబంధనను పటిష్టంగా అమలు చేయడం. ఆరేండ్ల తర్వాత పిటిషన్ ఈ జనవరిలో రెండోసారి విచారణకు వచ్చింది. పిటిషనర్ల డిమాండ్లపై సమాధానం ఎందుకు చెప్పలేదని యూజీసీపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో యూజీసీ గత నెలలో హడావుడిగా తన ముసాయిదా నిబంధనలు విడుదల చేసింది. పాత నిబంధల స్థానంలో వీటిని అమలు చేస్తామంటూ ప్రకటించింది. తమ పిటిషన్‌లో ఆ తల్లులు గత యూజీసీ నిబంధనలను విశ్వవిద్యాలయాల్లో పటిష్టంగా అమలు చేయాలని కోరారు. అయితే నేటి యూజీసీ వారేమో ఉన్న నిబంధనలను మార్పులు చేసి వాటిని అమలు చేస్తామంటున్నారు. ఇక్కడే అసలు కిటుకు దాగుంది. నిజానికి కొత్త నిబంధనలు రూపొందించాలని వారు కోరలేదు. కోర్టు కూడా కొత్త నిబంధనలను రూపొందించమని యూజీసీకి చెప్పలేదు. సరే, చేసిన ఆ మార్పులైనా కులవివక్షను అంతం చేసేలా ఉన్నాయా అంటే అదీ లేదు. ఉన్న నిబంధనలను కూడా నీరుకారుస్తున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం, చేసిన ఫిర్యాదు తప్పని తేలితే ఫిర్యాదుదారుపై చర్యలు తీసుకోవచ్చంటూ విద్యా సంస్థలకు యూజీసీ ఆదేశాలు జారీ చేసింది. ఇది అత్యంత ప్రమాదకరం. యూనివర్సిటీల్లో వివక్షను రూపుమాపడం కంటే, తప్పుడు కేసులకు జరిమానాలు విధించాలన్న తపనే యూజీసీలో ఎక్కువగా ఉన్నట్టు దీన్ని బట్టి కనిపిస్తోంది. పైగా ఈ నిబంధనను అడ్డుపెట్టుకొని ఫిర్యాదులో వాస్తవం ఉన్నప్పటికీ తప్పుడు ఫిర్యాదుగా చిత్రీకరించే అవకాశం ఉంటుంది. అంతేకాదు అసలు ఫిర్యాదు చేయడానికే భయపడే ప్రమాదమూ లేకపోలేదు. ఇక ఓబీసీల ప్రస్తావనే ముసాయిదాలో లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే సమానత్వం సాధించడం కోసం ఏర్పాటు చేసే ఈక్విటీ కమిటీలకు సంబంధించిన నిబంధనలు కూడా ఆందోళన కలిగించేలా ఉన్నాయనే వాదన కూడా బలంగా వినిపిస్తోంది. ఇలా ఎవరికీ అక్కరకు రాని ఈ కొత్త మార్పులను యూజీసీ ఎవరి ప్రయోజనం కోసం చేసినట్టో! 2012 నాటి నిబంధనల్లో కుల వివక్షను రూపుమాపేందుకు అవసరమైన ఎన్నో క్లాజులు ఉన్నాయి. విశ్వ విద్యాలయాల్లో వివక్ష ఎన్ని రకాలుగా జరుగుతుందో స్పష్టంగా వివరించారు. అంతేకాదు కులతత్వం ఎలా వేళ్లూనుకుంటోందో కూడా చెప్పారు. అయితే కొత్త నిబంధనల్లో వీటి ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. నిజానికి మేధావులకు నిలయాలైన విశ్వవిద్యాలయాలను తమ గుప్పెట్లో పెట్టుకొని దేశ వ్యాప్తంగా మతోన్మాదాన్ని పెంచి పోషించాలని బీజేపీ ఎప్పటి నుండో పావులు కదుపుతోంది. ఇప్పటికే యూనివర్సిటీలలో తమకు అనుకూలమైన వారిని వీసీలుగా నియమించుకొని యథేచ్ఛగా తన ఎజెండాను ముందుకు తీసుకెళుతోంది. ఇక యూజీసీనైతే తన ఆధీనంలో ఉంచుకుని ఇష్టానుసారం వాడుకున్నది. దీనికి నిదర్శనమే ఈ కొత్త నిబంధనలు. వాస్తవానికి 2012లో యూజీసీ మాజీ చైర్మెన్ డాక్టర్ సుఖ్‌దేవ్ థోరట్ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ ఆనాటి నిబంధ నలను రూపొందించింది. విశ్వవిద్యాలయాల్లో కుల వివక్ష అనే అంశంపై విస్తృతంగా అధ్యయనం చేసిన వ్యక్తి ఆయన. కానీ నేడు కొత్త నిబంధనలను రూపొందించిన కమిటీని పరిశీలిస్తే ఇందులోని సభ్యులందరూ కాషాయ దళానికి వారసులే అని తేలింది. పైగా కమిటీలో ఒక్క దళితుడుకి మాత్రమే అవకాశం కల్పించారు. అలాంటప్పుడు ఆ ముసాయిదా ఎవరికి అనుకూ లంగా ఉంటుందో ఇట్టే ఊహించవచ్చు. అందుకే మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు ముక్తకంఠంతో దీన్ని వ్యతిరేకిస్తు న్నారు. ఇప్పటికైనా యూజీసీ తన తప్పును సరిదిద్దుకోవాలి. కాషాయ పాలకులకు జీ హుజూర్ అనకుండా స్వతంత్రంగా వ్యవహరించాలి. ఎలాంటి మార్పులు లేకుండా ఆ తల్లులు కోరినట్టు 2012 నాటి నిబంధనలనే పటిష్టంగా అమలు చేయాలి. మరో రోహిత్ వేములను బలికాకుండా, మరో తల్లి కడుపు కోతకు గురికాకుండా చూడాలి.

# ఆర్థిక మాంద్యంలో అమెరికా

దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలతో అమెరికా స్టాక్ మార్కెట్ కకావికల మవుతోంది. మదుపరుల సంపద నిలువునా ఆవిరైపోతోంది. ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధంతో అమెరికా స్టాక్ మార్కెట్లు నాలుగు ట్రిలియన్ డాలర్ల మేర నష్టపోయాయి. ఇది బ్రిటన్, ఫ్రాన్స్ జీడీపీల కంటే ఎక్కువేనని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ అనాలోచిత నిర్ణయాల కారణంగా నాస్‌దాక్ సూచీ నాలుగు శాతం, ఎస్ అండ్ పీ -500 సూచీ 2.7 శాతం నష్టపోయాయి. ఒక దశలో 3.6 శాతం నష్టపోయిన ఎస్ అండ్ పీ -500 సూచీ ఆ తర్వాత కొద్దిగా తేరుకుంది. 2022 తర్వాత అమెరికా స్టాక్ మార్కెట్‌లో ఇదే అత్యంత దారుణమైన రోజని నిపుణులు వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో చిక్కుకుపోతోందని, వాణిజ్య యుద్ధాన్ని ఎదుర్కొంటోందని ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్టాక్ మార్కెట్ అనేక ట్రిలియన్ డాలర్లు నష్టపోతోంది. వాషింగ్టన్: 2022 తర్వాత అమెరికాలో టెక్నాలజీ షేర్ల ధరలు ఈ స్థాయిలో పతనం కావడం ఇదే మొదటిసారి. కేవలం షేర్ల విలువ మాత్రమే కాదు కార్పొరేట్ బాండ్లు, అమెరికా డాలర్, క్రిప్టో కరెన్సీలు కూడా భారీగా నష్టపోతున్నాయి. ఇంత జరుగుతున్నా ట్రంప్ మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని వీడడం లేదు. సుంకాలకు సంబంధించి తాను అనుసరిస్తున్న విధానాలు దేశానికి ఎంత చేటు తెస్తున్నాయో ఆయన అర్థం చేసుకోవడం లేదు. సుంకాలతో అమెరికాకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుందో తెలియదు కానీ అగ్రరాజ్యం ఆర్థిక మాంద్యంలోకి జారుకుంటుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ కూడా దీనిని తోసిపుచ్చడం లేదు. దీంతో మదుపరుల నమ్మకం సడలిపోతోంది. ఫిబ్రవరి 19న జీవితకాల గరిష్ట స్థాయిని తాకిన ఎస్ అండ్ పీ -500 సూచీ ఆ తర్వాత 8 శాతానికి పైగా విలువను కోల్పో యింది. అమెరికా మార్కెట్ల పతనానికి అనేక కారణాలు కన్పిస్తున్నప్పటికీ వాణిజ్య విధానంలో ట్రంప్ తెచ్చిన మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు ప్రధాన కారణాలని లాజర్డ్ సీఈఓ పీటర్ ఓర్స్‌జాగ్ అభిప్రాయపడ్డారు. అమెరికాకు ప్రధాన వాణిజ్య భాగస్వామ్య దేశాలైన కెనడా, మెక్సికో, యూరో పియన్ యూనియన్ ఇప్పుడు తమ వ్యాపార వ్యూహాలను మార్చు కుంటున్నాయని ఆయన చెప్పారు. మార్కెట్లలో అనిశ్చితి కారణంగా మదుపరులు సురక్షితమైన ట్రెజరీ బాండ్లలో పెట్టుబడులు పెట్టేం దుకు ఆసక్తి కనబరు స్తున్నారు. అమెరికాలో రాబోయే సంవత్సర కాలంలో మాంద్యం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని గోల్డ్‌మన్ శాక్స్ సంస్థ అంచనా వేసింది. గతంలో వేసిన వృద్ధి రేటు అంచనా 2.2 శాతాన్ని ఆ సంస్థ 1.7 శాతానికి తగ్గించింది. ట్రంప్ వాణిజ్య విధానాలు అమెరికా ఆర్థిక వ్యవస్థపై ఎంత దారుణమైన ప్రభావం చూపుతున్నాయో తాజా పరిణామాలను గమనిస్తే అర్థమవుతుంది. వాణిజ్య యుద్ధం అమెరికాను మాంద్యంలోకి నెడుతుందని ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. దీనిపై ట్రంప్ కూడా ఏమీ చెప్పడం లేదు. అమెరికా మాంద్యం దిశగా



వెళుతోందా అని ఫాక్స్ న్యూస్ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానాన్ని దాటవేశారు. 'అలా అంచనాలు వేయడాన్ని నేను ఇష్టపడను. ఇది పరివర్తన దశ. మేము చాలా పెద్ద పని పెట్టుకున్నాము. సంపదను తిరిగి అమెరికాకు తీసుకువస్తున్నాము. అందుకు సమయం పడుతుంది' అని చెప్పుకొచ్చారే తప్ప మాంద్యం అవకాశాలను తోసిపుచ్చలేదు.

### హామీలేవీ ఇవ్వలేదు : భారత్

అమెరికా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తానని తాను ఎలాంటి హామీ ఇవ్వలేదని భారత్ స్పష్టం చేసింది. సుంకాలను తగ్గించేం దుకు భారత్ అంగీకరించిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కేంద్రం స్పందించింది. అలాంటి హామీ ఏదీ ఇవ్వలేదని ఓ పార్లమెంటరీ కమిటీకి తెలియజేసింది. 'సమస్య పరిష్కారానికి సెప్టెంబర్ వరకూ గడువు కావాలని మాత్రమే అడిగాము' అని వివరించింది. రెండు దేశాలు పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం దిశగా కృషి చేస్తున్నాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ భర్త్వాల్ తెలిపారు. తక్షణం సుంకాల సర్దుబాటు కుదుర్చుకునే కంటే దీర్ఘకాల వాణిజ్య సహకారంపై దృష్టి సారిస్తున్నామని ఆయన చెప్పారు.

### మాంద్యం చుట్టే చర్చలు

ట్రంప్ స్నేహితుడు, అమెరికా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎలన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ షేర్ల ధరలు కూడా పది శాతానికి పైగా పతనమయ్యాయి. అమెరికాలో ఇప్పుడు ఎక్కడ చూసినా మాంద్యం పైనే చర్చలు సాగు తున్నాయి. కెనడా, మెక్సికో, చైనాపై ట్రంప్ విధిం చిన సుంకాలు గత వారమే అమలులోకి వచ్చాయి. దీంతో తన విధానాలపై ట్రంప్ వెనక్కి తగ్గబోరని అందరికీ అర్థమై పోయింది. ఫలితంగా స్టాక్ మార్కెట్‌లో కుదుపులు మొదలయ్యాయి. ఇది ఇన్వెస్టర్లలో అనిశ్చితికి కారణమవుతోంది. బుధవారం విడుదలయ్యే ద్రవ్యోల్బణ సమాచారం కోసం వారు ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది తమ సంపద కండ్ల ముందే భారీగా ఆవిరైపోతుండడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు.

## నేరస్తులకు రక్షణ కల్పిస్తున్న నితీష్‌కుమార్ : తేజస్వియాదవ్



పాట్నా : బీహార్ రాష్ట్రంలో నేరస్తులకు సిఎం నితీష్‌కుమార్ రక్షణ కల్పిస్తున్నారని ఆర్‌జెడి నేత, మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ విమర్శించారు. నితీష్ హయాంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి. నేరాలు పెరిగిపోతున్నాయని తేజస్వి ఆరోపించారు. ఇటీవల బీహార్‌లో తనిష్క్ షోరూమ్‌లో దొంతనం జరిగింది. సుమారు 25 కోట్ల రూపాయల బంగారు నగల్ని దొంగతనం చేశారు. ఈ నేపథ్యంలో బుధవాం తేజస్వి మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని మీరందరూ గమనించే ఉంటారు. నేరస్తులకు అడ్డుఅడుపు లేకుండా పోయింది. దొంగలు రాత్రిపూట మాత్రమే దొంగతనం చేయడం లేదు. పట్టపగలే.. అందరూ చూస్తుండగానే వారు దొంగతనాలకి పాల్పడుతున్నారు' అని ఆయన అన్నారు. ఇటీవల రాష్ట్రంలోని భోజ్‌పూర్, హాజిపూర్ స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చాయి. రాష్ట్రంలో నేరాలు పెరిగిపోతున్నాయి. ఇటీవల సిఎం నితీష్ కుమార్ సొంత జిల్లా అయిన నలందాలో ఒక బాలికను అమానుషంగా హింసించారు. ఆమె పాదాలకు మేకులు దిగగొట్టి పొలాల్లో పడేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించలేదు. బీహార్‌లో నేరాల రేటు పెరిగిపోతుందని జాతీయ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలే చెబుతున్నాయి అని తేజస్వియాదవ్ అన్నారు. కొన్ని జిల్లా జైళ్లల్లో హింస కారణంగా ఖైదీలు చనిపోతున్నారు. ఈ ఘటనలపై ప్రభుత్వం ఏవిధంగా స్పందించడం లేదు. దీన్నిబట్టి చూస్తే సిఎం నేరస్తుల్ని రక్షిస్తున్నారు. ఈయన జైళ్లనుంచి విడుదలహయాంలో చాలామంది నేరస్తులుయ్యారు. నితీష్ కుమార్ నేరస్తులకు అనుకూలంగా చట్టాన్ని కూడా మారుస్తున్నారు అని తేజస్వియాదవ్ విమర్శించారు.

## సిఐడి విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి హాజరు




విజయవాడ : కాకినాడ పోర్ట్ వాటాల బదిలీ కేసులో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి బుధవారం విజయవాడలోని సిఐడీ రీజనల్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విజయసాయిని మినహా ఇంకా ఎవరినీ సీఐడీ అధికారులు లోపలకు అనుమతించలేదు. కాకినాడ పోర్ట్ వాటాల బదిలీ కేసు లో ఏపీ సీఐడీ అధికారులు రెండు రోజుల క్రితం విజయసాయి రెడ్డి కి నోటీసులు ఇచ్చారు. ఈరోజు ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని ఆ నోటీసులో పేర్కొన్నారు. దీంతో ఆయన ఈరోజు విజయవాడ సిఐడీ రీజనల్ కార్యాలయం లో విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్టులో వాటాను బలవంతంగా రాయించుకున్న వ్యవహారంపై విజయసాయిపై కేసు నమోదు చేశారు. అప్పుడు వాటాల్లో పాత్రధారులు, సూత్రధారులపై విజయసాయి రెడ్డిని సీఐడీ అధికారులు ప్రశ్నించనున్నారు. సీఐడీ కార్యాలయంలోకి విజయసాయి రెడ్డి మినహా ఇంకా ఎవరినీ అధికారులు లోపలకు అనుమతించలేదు. న్యాయవాదులకు కూడా అనుమతి లేదన్నారు. ఇటీవల వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాకినాడ సీపోర్టు ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు ను బెదిరించి అక్రమంగా వాటాలను తీసుకున్న కేసులో విజయసాయిపై కేసు నమోదైంది. కేవీ రావు ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సీఐడీ.. వైసీపీ నేత సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డితో పాటు విజయసాయిపైనా కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా విక్రాంత్ రెడ్డి, విజయసాయిరెడ్డిని ఏ-2గా, శరత్‌చంద్రారెడ్డి ఏ3గా ఉన్నారు. ఈ కేసులో ఈడీ కూడా కొన్నాళ్ల కిందట విజయసాయిని విచారించిన సంగతి తెలిసిందే.

## రైతులను శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం: జిష్ణుదేవ్‌వర్మ

హైదరాబాద్: మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ



తెలిపారు. అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు తెలంగాణ అని, 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరకి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు.

## అత్యంత కాలుష్య రాజధానిగా ఢిల్లీ
### కాలుష్య నగరంగా బైర్నిహట్
### టాప్ 20 నగరాల్లో 13 భారత్‌లోనే



న్యూఢిల్లీ : ప్రపంచంలోనే అత్యంత కాలుష్యంగా వున్న టాప్ 20 నగరాల్లో 13 నగరాలు భారత్‌లోనే వున్నాయి. వీటిల్లో మేఘాలయలోని బైర్నిహట్ నగరం ప్రపంచలోనే ప్రథమ స్థానంలో వుందని మంగళవారం ప్రచురితమైన కొత్త నివేదిక పేర్కొంది. కాలుష్య రాజధాని నగరాల్లో ఢిల్లీ తన మొదటిస్థానాన్ని కొనసాగిస్తోంది. ప్రపంచ నగరాల్లోని వాయు నాణ్యతపై స్విస్ ఎయిర్ టెక్నాలజీ కంపెనీ ఐక్యు ఎయిర్ 2024 సంవత్సరానికి వెలువరించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచంలోనే అత్యంత కలుషితమైన దేశంగా భారత్ 2023లో మూడో స్థానంలో వుండగా, 2024లో ఐదవ స్థానంలోకి వచ్చింది.కొంత మెరుగుదల ఉన్నప్పటికీ ఇంకా చేయవలిసింది ఎంతో ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీని దాటి బైర్నిహట్ మొదటి స్థానంలో చేరడానికి అక్కడ ఉన్న పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం ప్రధాన కారణం. ప్రపంచంలోని టాప్ 20నగరాల్లో పొరుగునున్న పాకిస్తాన్‌లో నాలుగు నగరాలుండగా, చైనాలో ఒకటి వుంది. క్యూబిక్ మీటర్‌కు 50.6 మైక్రోగ్రాములు చొప్పున గతేడాది భారత్‌లో పిఎం 2.5 కాన్‌సెంట్రేషన్‌ల్లో ఏడు శాతం క్షీణత నమోదైంది. 2023లో ఇది 54.4 మైక్రోగ్రామ్స్‌గా వుంది. గాలి నాణ్యత ఢిల్లీలో చాలా అధ్వాన్న స్థితికి చేరుకుంది. 2023లో క్యూబిక్ మీటర్ గాలిలో 102.4 మైక్రో గ్రాములుండగా, 2024కి వచ్చేసరికి అది 108.3కి చేరుకుంది. భారత్‌లోని అత్యంత కలుషితమైన నగరాల్లో బైర్నిహట్, ఢిల్లీ, పంజాబ్‌లోని ముల్లాన్‌పూర్, ఫరిదీబాద్, లోని, గురుగ్రామ్, గంగానగర్, గ్రేటర్‌నొయిడా, భివాండి, ముజఫర్‌నగర్, హనుమాన్‌ఘడ్, నొయిడాలు వున్నాయి. డబ్ల్యుహెచ్‌ఓ పరిమితి విధించిన కాలుష్యం కన్నా 10రెట్లు అధికంగా వున్న నగరాలు భారత్‌లో 35శాతం వున్నాయని నివేదిక పేర్కొంది.

# ప్రజారోగ్యానికి ముప్పు




రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతున్న వైద్య కళాశాలలకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) నమూనాను వర్తింపజేసే టిడిపి కూటమి ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికే మిణుకు మిణుకుమంటున్న ప్రజారోగ్యాన్ని మరింత చీకటిమయం చేస్తుంది. వైద్య విద్యను మరింతగా ప్రైవేటీకరిస్తుంది. ప్రభుత్వ ప్రతిపాదిత 'పిపిపి' మోడల్ ప్రైవేటు, కార్పొరేట్ల లాభాలకు బాగా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంవత్సరాల్లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని గత వైసిపి ప్రభుత్వం తలచింది. కొత్తగా నెలకొల్పబోయే కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టగా, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకొస్తే సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ప్రజలు నిజమే కాదా అని నమ్మారు. అధికారంలోకొచ్చాక పి-3 అనడం ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే. సెల్ఫ్‌ఫైనాన్స్ అని వైసిపి సర్కారు వైద్య విద్యార్థుల భవిష్యత్తును పెనం మీదికి నెట్టగా కూటమి ప్రభుత్వం ఏకంగా పొయ్యిలోకి తోసినట్లయింది. రాష్ట్ర విభజన తర్వాత వైద్య విద్యలోకానీ, వైద్య మౌలిక సదుపాయాల్లోకానీ ఎ.పి. పరిస్థితి తెలంగాణతో పోల్చితే వెనకబాటులో ఉంది. విభజనతో నష్టపోయిన రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య విద్య, సౌకర్యాలు పెరగాలి. నవ్యాంధ్రలో పాలన చేసిన వైసిపి, టిడిపి ఆలోచన ఆ దిశలో లేదు. రాష్ట్రంలో ఆరు వేల వరకు ఎంబిబిఎస్ సీట్లుండగా సగం ప్రైవేటులోనివే. మొత్తం 36 మెడికల్ కాలేజీలు ఉండగా సగం ప్రైవేటువే. స్థానికంగా ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదవాలంటే లక్షలు కుమ్మరించాలి. ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ శూన్యం. రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన మోతుబరుల చేతుల్లో ప్రైవేటు మెడికల్ కాలేజీలున్న నేపథ్యంలో ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఆశించడం శుద్ధ దండగ. అన్నేసి లక్షలతో ప్రైవేటు కాలేజీల్లో సీట్లు కొనలేక వైద్య విద్యపై ఆసక్తి ఉన్న ఔత్సాహిక యువత తమ ఆలోచనను విరమించుకుంటున్నారు. మరికొంత మంది తక్కువ ఖర్చులో మెడిసన్ చేసేందుకు చైనా, ఫిలిప్పైన్స్, ఉక్రెయిన్ తదితర దేశాలకు వలస పోతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతారని విద్యార్థులు ఎంతో ఆశ పడ్డారు. పి-3 మోడల్ అని ప్రభుత్వం వారి ఆశలను అడియాశలు చేసింది. కూటమి సర్కార్ ప్రకటించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' నినాదం ఐశ్వర్య, ఆరోగ్య, ఆనంద రాష్ట్రాన్ని నిర్మించడం. ప్రజలందరూ ఆరోగ్యవంతులు కావాలంటే ఆ రంగానికి బడ్జెట్‌లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించాలి. జిడిపిలో కనీసం 2.5 శాతం ప్రజారోగ్యానికి ప్రభుత్వాలు ఖర్చు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఆరోగ్యాంధ్ర చేస్తామంటున్న కూటమి సర్కారు తన బడ్జెట్‌లో ఆరు శాతం ఇవ్వడం కనాకష్టమైపోయింది. చివరికి ఎంత ఖర్చు చేస్తారో తెలీదు. ఆస్పత్రుల్లో మందుల్లేవని అధికార సభ్యులే అసెంబ్లీలో గోల చేశారు. 108, 104 సేవలు, ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవ అరకొరే. డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు వేలాదిగా ఉన్నాయని స్వయాన మంత్రి శాసనసభకు సెలవిచ్చారు. డాక్టర్ పోస్టులకు ఎన్నిసార్లు నోటిఫికేషన్లు ఇచ్చినా రాకపోవడానికి కారణం లక్షలు పోసి ప్రైవేటు కాలేజీల్లో చదివిన వారికి సంపాదన, కెరీర్ పరమావధిగా దేశీయ కార్పొరేట్ ఆస్పత్రులు, విదేశాల బాట పట్టడమే. ప్రతి వెయ్యి మందికీ ఒక క్వాలిఫైడ్ డాక్టర్ ఉండాలని డబ్ల్యుహెచ్‌ఓ నిర్దేశించింది. తామొచ్చాక ఆ టార్గెట్‌ను దాటేశామంటోంది మోడీ ప్రభుత్వం. నగరాలు, పట్టణాల్లో ఆ నిష్పత్తిలో వైద్యులుండవచ్చునేమో కానీ గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు చాలా చాలా అధమ స్థాయిలో ఉన్నాయనడానికి ఏజెన్సీలో తరచు కనిపించే డోలీ మోతలే నిదర్శనం. ఆరోగ్యం ప్రజల హక్కు. అది సాకారం కావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య సదుపాయాలు పరిపుష్టం కావాలి. ప్రభుత్వ రంగంలోనే వైద్య కాలేజీలు, ఆస్పత్రులు కొనసాగాలి. పి-3, పి-4 నమూనాలు మితిమీరిన చార్జీలు మోది ప్రజల మూలగ పీలుస్తాయి.

# ఇప్పటికైనా స్పందించాలి




పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మాజీ చైర్ పర్సన్ మాదబీ పూరి బుచ్ విషయంలో కేంద్రంలోని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం మానివేయాలి. అవినీతి నిరోధక శాఖ కేసులను విచారించే ముంబయిలోని ప్రత్యేక కోర్టు ఆమెపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించిన తరువాత కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోవడం క్షంతవ్యం కాదు. పూరి బుచ్‌తో పాటు, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ఛైర్మన్ ప్రమోద్ అగర్వాల్, సిఇఓ సుందరరామన్ రామమూర్తిపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఎసిబిని ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ప్రత్యేక న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేస్తే, హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేంతవరకు కేంద్ర ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేకపోవడం గమనార్హం. ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయాలన్న ప్రత్యేక కోర్టు ఆదేశాలను పూర్తిగా కొట్టివేయాలని హైకోర్టును పూరి బుచ్ అభ్యర్థించగా అందుకు నిరాకరించిన న్యాయస్థానం తొలుత ఒక రోజుకు, ఆ తరువాత నాలుగు వారాలకు స్టే ఇచ్చింది. 1994లో జరిగిన ఒక లావాదేవీలో సెబీ నిర్లక్ష్యం కారణంగా తన కుటుంబం భారీ ఆర్థిక నష్టానికి గురైందని, దానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నది ఈ కేసులో ఫిర్యాదుదారుని వాదన. అప్పట్లో తాను సెబిలోనే లేనని వాదించి పూరి బుచ్ హైకోర్టులో స్టే పొందారు. అయితే, సెబి నిర్లక్ష్యం ఉందా లేదా అన్నదే అసలు ప్రశ్న! ఆ నిర్లక్ష్యం మోసపూరిత కంపెనీకి ప్రజలను నష్టపరిచే అవకాశం ఇచ్చిందా లేదా అన్నది మరో ప్రశ్న! తప్పు ఎప్పుడు జరిగిందన్నది కాదు, తప్పు జరిగిందని తెల్సిన తరువాత బాధ్యత కలిగిన పదవిలో ఉండి ఏం చేశారన్నది ఇంకో ప్రశ్న! ఈ ప్రశ్నలకు హైకోర్టు విచారణలో సమాధానాలు వస్తాయో లేదో చూడాల్సి వుంది. సెబి అధ్యక్షురాలిగా ఉన్నన్ని రోజులు మాదబీ పూరి బుచ్‌పై ఈగ కూడా వాలని పరిస్థితి ఉందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీంతో బాధ్యతలు విరమించిన మరుసటి రోజే ప్రత్యేక న్యాయస్థానం ఆమెపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. సాంకేతిక కారణాలతో ఈ కేసులో స్టే పొందినప్పటికీ, ఆమెపై వెల్లువెత్తిన ఆరోపణల నుండి తప్పించుకోవడం అంత సులభం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పదవిలో ఉన్నన్ని రోజులు ఆమెకు మోడీ ప్రభుత్వ అండ పుష్కలంగా లభించింది. దీంతో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తినా, కొన్నింటికి ప్రాథమిక సాక్ష్యాధారాలు వెలుగులోకి వచ్చినా ఆమెపై నామమాత్రపు చర్యలు కూడా తీసుకోలేదు. దీంతో సెబి ప్రతిష్ట కూడా మసకబారింది. నిజానికి, 1992లో వెలుగులోకి వచ్చిన హర్షద్ మెహతా కుంభకోణం తరువాత స్టాక్ లావాదేవీలపై మాదబీ పూరి బుచ్ సెబీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలోనే భారీ స్థాయిలో చర్చ జరిగింది. న్యూయార్క్‌కు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్ బర్గ్ పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలే దీనికి కారణం. భారత ప్రభుత్వ తీర్మానం ద్వారా 1988లో ఏర్పాటైన సెబి అచిర కాలంలోనే ప్రతిష్టాత్మక సంస్థగా రూపుదిద్దుకుంది. 5.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తికి భారత స్టాక్ మార్కెట్‌ను చేర్చడంలో సెబీది కీలక పాత్ర. దీనికోసం ఆ సంస్థ ఎన్నో కఠిన నియమాలు రూపొందించి అమలు చేస్తోంది. హర్షద్ మెహతా కుంభకోణం తరువాత మరోసారి అటువంటి అవకతవకలు జరగకుండా రూపొందించిన నియమ నిబంధనలను ప్రధానమంత్రి మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానికి లబ్ధి చేయడం కోసం తుంగలో తొక్కారన్నది పూరి బుచ్‌పై ఉన్న ప్రధాన ఆరోపణ. స్టాక్ మార్కెట్ అవకతవకలకు సంబంధించి అదానిపై నమోదైన 24 అభియోగాలను సెబీ అధ్యక్షురాలి హోదాలో విచారించి ఆమె క్లీన్ చిట్ ఇచ్చారు. స్టాక్ ధరల తారుమారు, కార్పొరేట్ దుష్ప్రవర్తన, అదాని పెట్టుబడులు ఉన్న ఆఫ్‌షోర్ సంస్థల్లో తన భర్తతో కలిసి వాటాలు తీసుకోవడం తదితర అంశాలను కూడా హిండెన్‌బర్గ్ వెలుగులోకి తెచ్చింది. నిజానికీ, ఈ ఆరోపణలు వచ్చిన వెంటనే తనంతట తానుగా ఆమె పదవి నుండి తప్పుకొని ఉండాల్సింది. లేదా, కేంద్ర ప్రభుత్వమైనా తప్పించి, అనంతర చర్యలు తీసుకోవాల్సి ఉండింది. ఆ రెండూ జరగలేదు. ఇప్పుడు, ఏదో రూపంలో ఆమె బోను ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలి.

# కొడిగడుతున్న బాల్యం



భావితరానికి పునాదిరాయిగా ఉండాల్సిన బాల్యం దుర్భరమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతోంది. గడపదాటిన బాల్యం వీధుల్లో మురికివాడల్లో దినమొక గండంగా జీవనం సాగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 15 కోట్లు, దేశవ్యాప్తంగా 20 లక్షల మంది పిల్లలు వీధుల్లో జీవనం సాగిస్తున్నట్లు అంచనా. వీరంతా రైల్వే ప్లాట్‌ఫామ్‌లు, బస్‌స్టాండ్‌లు, మురికివాడలు, ఫుట్‌పాత్‌లపై నివసిస్తున్నారు. చెత్త ఏరుకోవడం, చిన్నాచితక ఫుట్‌పాత్ పనులు చేయడం వీరికి అత్యంత సాధారణ జీవనోపాధిగా మారింది. 72 % మంది పిల్లలు ఆరేళ్ల పైబడి ఉండి, బాల కార్మికులుగా కొనసాగుతున్నారు. అశుభ్ర వాతావరణంలో జీవనం సాగిస్తుండటంతో తరచుగా అనారోగ్యానికి గురవుతుండటం, ఆకలిని ఎదుర్కొంటూ పోషకాహార లోపంతోఉంటున్నారు. న్యూఢిల్లీ, కోల్‌కతా, ముంబై వంటి నగరాల్లోని వీధులు మురికివాడలు ఇందుకు అద్దంపడుతున్నాయి. వ్యూహాత్మక కారణాలవల్ల తమ కుటుంబాలను, ఇళ్లను విడిచి వీధుల్లోకి చేరుతున్నారు. కుటుంబ సమస్యలతో 39.1%, పేదరికం కారణంగా 20.9%, నగరాన్ని చూడాలని వచ్చి తప్పిపోయినవారు 3.6% మంది పిల్లలు వీధిబాలలుగా గుర్తించినట్లు పలు సర్వేలు వెల్లడించాయి. మన రాష్ట్రంలో సుమారు 34,037 మంది వీధిబాలలను మహిళా శిశు సంక్షేమశాఖ, పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో గుర్తించారు.

చదువుకోవాల్సిన వయసులో భిక్షాటన, వీధుల్లో వస్తువులు అమ్ముకోవడం, రోడ్ల పక్కన దుకాణాల్లో పనిచేయడం, కూలిపని, మోటార్ మెకానిక్ షెడ్డుల్లో, హొటల్స్ ఉపాధి మార్గాలుగా ఉన్నాయి. జీవన సంగ్రామ ప్రాంగణంలో అలుపెరగని సమరం సాగిస్తున్న వీధి బాలల మనసులు తడితే ఎన్నెన్నో కథలు.. మరెన్నెన్నో విషాదగాథలు. తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు నోచుకోలేక విధివంచితులుగా మిగిలినవారు, కన్నతల్లి మరణిస్తే రెండో పెళ్ళిచేసుకున్న తండ్రిపై ద్వేషంతో విశాల ప్రపంచంలోకి అడుగుపెట్టినవారు, తల్లెవరో, తండ్రెవరో తెలియని దయనీయ స్థితిలో గాలికీ, ధూళికీ పెరుగుతున్న అభాగ్యజీవులు.. ఇలా ఎందరో పిల్లలు సరైన దిశాదర్శనం లేక మొగ్గలోనే వాడిపోతున్న జీవితాలకు సంకేతాలుగా మిగిలిపోతున్నారు. మన దేశంలో ప్రతి 18 మంది పిల్లల్లో ఒకరు కార్మికుడని గణాంక వివరాలు చెబుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లోని 28% మంది పిల్లలు విద్యాబుద్ధులకు నోచుకోవడం లేదు. కొవిడ్ కారణంగా 'లాక్ డౌన్'లో ఉన్న సమయంలో వీరి పరిస్థితి మరింత అధ్వానంగా ఉండింది. ఈ దశలో అందరూ కేంద్ర ప్రభుత్వంవైపు ఆశగా చూసినప్పటికీ, 'అసలు వాళ్ళంతా ఏ రాష్ట్రాలవారు, వాళ్ళు ఎక్కడికి వలస వెళ్లి ఏమి చేస్తున్నారు, గణాంకాలు ఏవీ తమ వద్ద లేవు' అని ప్రభుత్వం పార్లమెంట్‌లోనే తన నిస్సహాయతను వ్యక్తం చేసింది. దీంతో ఆ పిల్లల ఉనికి ప్రశ్నార్థకంగా మారడం, చాలా మంది మరణించడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. అదలావుండగా, వీధిబాలలు వీరి నిస్సహాయత చవకైన కూలీలుగా మారి కొంతమందికి లబ్ధి చేకూర్చుతోంది. వీధిబాలల సంరక్షణ, భద్రత, పునరావాసం కోసం జాతీయ బాలల హక్కుల సంరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) రూపొందించిన ప్రామాణిక విధివిధానాలను అమలు చేయాలని, బాలస్వరాజ్ పోర్టల్‌లలో నమోదైన పిల్లలను రక్షించడానికి, పునరావాసం కల్పించడానికి చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టు కూడా ఆదేశించింది. వీధి బాలలను ఆశ్రయ కేంద్రాలకు తరలించడంకన్నా వారి కుటుంబాలతో కలిపేందుకు ప్రయత్నించాలని, వారికి అవసరమైన సంరక్షణ, భద్రతను అందజేయాలంటూ నిబంధనలు సూచిస్తున్నప్పటికీ ఆయా రాష్ట్రాలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు తదితర వర్గాల మధ్య సమన్వయం లేకపోవడంతో వీధి బాలల జీవితం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుగా మారింది. ఏ రోజుకు ఆ రోజు పనిచేస్తేనే గానీ కడుపు నిండని వీధి బాలలు చెత్త ఏరుకోవడం, భిక్షాటన, కూడళ్ల వద్ద వస్తువులు అమ్మడం వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుంటున్నారు. మరి కొంతమంది దళారుల ఉచ్చులో చిక్కుకుని మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలను దొంగచాటుగా విక్రయిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. విధి నిర్వహణలో భాగంగా శక్తినిమించిన పనులు చేయడంతో గాయాల పాలవడం, అనారోగ్యం వంటి సమస్యలు తరచుగా తలెత్తుతున్నాయి. దీనికితోడు అపరిశుభ్రతమైన వాతావరణంలో జీవనం సాగిస్తుండడంతో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. చాలా మంది పిల్లలకు జనన, కుల, కుటుంబ ఆదాయ ధ్రువీకరణ గుర్తింపు వంటి పత్రాలు లేకపోవడంతో విద్య, సాంఘిక సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందలేకపోతున్నారు. ఈమేరకు ప్రభుత్వం పలు విధానాలు రూపొందించినప్పటికీ వీటిపై ఈ పిల్లలకు అవగాహన లేకపోవడంతో వాటిని అందుకోలేకపోతున్నారు. ఇంటికి, తల్లిదండ్రులకు దూరమైన పిల్లల జీవితం దాదాపుగా వీధుల్లోనే ముగుస్తుండటం బాధాకరమైన విషయం. మురికివాడల స్వరూపాన్ని మార్చే లక్ష్యంతో 'భిన్నత్వంలో ఏకత్వం' అనే నినాదంతో ముందుకు వచ్చిన ప్రభుత్వాలు, సురక్షితమైన సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో విఫలమయ్యాయి.దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వలసల సంఖ్య రెట్టింపైంది. చట్టవిరుద్ధంగా ఆక్రమించబడిన ప్రభుత్వ భూములు, ఫుట్‌పాత్‌లపై గుడిసెలు వేసుకుని జీవిస్తున్న కుటుంబాల సంఖ్య పెరిగింది. దీంతో మురికివాడలు పెరిగిపోయాయి. దోపిడీ, భిక్షాటన, మాదకద్రవ్యాల విక్రయం వంటి కార్యకలాపాలు కుటుంబాలకు ఆర్థికసాయంగా నిలుస్తోంది. ఈ ప్రమాదకర ఉపాధిమార్గాలు పిల్లల్లో నేరపూరిత మనస్తత్వాన్ని పెంచుతున్నాయి. క్రమంగా లైంగిక హింసకు బాధితులుగా మారుతున్నారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి 'బేటీ బచావో బేటీ పడావో' వంటి విధానాలను జువెనైల్ చట్టం వంటి చట్టపరమైన రక్షణలతో అనుసంధానించడం అవసరం. మురికివాడ ప్రాంతాలకు అనుగుణంగా ఈ విధానాల పరిధిని విస్తరించాలి. మురికివాడల పిల్లలజీవితాలను మార్చడం ద్వారా నిజమైన, దీర్ఘకాలిక మార్పును ఆశించవచ్చు. మురికివాడల పిల్లలను పోషకాహార లోపం, దోపిడీల బారినుంచి రక్షింపబడాలి. స్థిరమైన సామాజిక మార్పుకోసం అట్టడుగువర్గాల మద్దతు ఎంతో అవసరం. పిల్లల రక్షణకోసం వ్యక్తులు, సంస్థలు ముందుకు రావాలి.